RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 2 పేజీలు - 8
సంచిక (Issue) : 146 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 20, సెప్టెంబర్, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



బిజెపి అధికారంలోకి రాగానే డంపింగ్ యార్డు తరలింపు 4లో




తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ దాడుల కలకలం 4లో

## చండీఘడ్ వర్సిటీ కేసుపై 'సిట్'

- ఆందోళనతో అట్టుడికిన వర్సిటీ ప్రాంగణం
- ఇప్పటికే ముగ్గురి అరెస్ట్..వార్డెన్ సస్పెన్షన్
- 24 వరకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

**చండీగఢ్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** పంజాబ్‌లోని చండీగఢ్ యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్ వార్డెన్ రజ్విందర్ కౌర్‌ను సస్పెండ్ చేశారు. విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తించిన ఘటనలో కౌర్‌ను సస్పెండ్ చేశారు. గర్ల్స్ హాస్టల్‌కు చెందిన కొందరి అమ్మాయిల ప్రైవేటు వీడియోలు లీకైన కేసులో అధికారులు చర్యలు తీసుకున్నారు. వర్సిటీని శనివారం వరకు మూసి వేస్తున్నట్లు అధికారులు చెప్పారు. దీంతో తమ పిల్లల్ని తీసుకువెళ్లేందుకు తల్లిదండ్రులు వర్సిటీకి - మిగతా 2లో



## కేరళలో కొనసాగుతున్న రాహుల్ యాత్ర

- అలప్పుజలో మత్స్యకారులతో చర్చ

**తిరువనంతపురం,సెప్టెంబర్19(ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కేరళలో కొనసాగుతోంది. పన్నెండో రోజు అలప్పుజాలోని పునప్ర ప్రాంతంలో యాత్ర ప్రారంభమైంది. యాత్ర ప్రారంభించేందుకు ముందు స్థానికంగా ఉన్న మత్స్యకారులతో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఇంధన ధరల పెరుగుదల, చేపలు నిల్వచేసే టెక్నాలజీ, విద్యాహక్కు ఇంకా దేశంలో పెద్ద సవాళ్లుగా మిగిలిపోయాయన్నారు. మొత్తం 19 రోజులపాటు కేరళలో జోడో యాత్ర జరగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రాహుల్ యాత్ర ఎర్నాకుళం జిల్లాకు.. 23న త్రిస్సూర్ చేరుకోనుంది. సెప్టెంబర్ 26, 27న పాలక్కడ్, 28న మలప్పురంలో భారత్ జోడో యాత్ర కొనసాగనుంది. కేరళలోని 7 జిల్లాల్లో పాదయాత్ర చేయనున్నారు రాహుల్ గాంధీ. అక్టోబర్ 1న కర్ణాటకలోకి యాత్ర ప్రవేశిస్తుంది.



### తెలంగాణలో వైభవంగా

## బతుకమ్మ సంబరాలు

25 నుంచి 3 వరకు ఉత్సవాల నిర్వహణ

భారీగా ఏర్పాట్లు చేయాలని సిఎస్ ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. బతుకమ్మ సంబురాలను - మిగతా 2లో

### తెలుగు రాష్ట్రాల్లో

## అసెంబ్లీ సీట్ల పెంపు

- పిటిషన్ విచారణకు స్వీకరించిన సుప్రీం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(ప్రజామంటలు):** తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సీట్ల పెంపుపై రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. తెలంగాణ అసెంబ్లీ సంఖ్యను 119 నుంచి 153కు, ఆంధ్రప్రదేశ్‌లోని 175 సీట్లను 225 వరకు పెంచాలని పర్యావరణ నిపుణుడు ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2014లో పేర్కొన్న నిబంధనలను అమలు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని - మిగతా 2లో

### ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో

# ఇడి దూకుడు

బిల్డర్ శ్రీనివాసరావు ఇంట్లో విస్తృతంగా సోదాలు

శ్రీనివాసరావును అదవుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరింత దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని 5 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. కరీంనగర్‌కు చెందిన బిల్డర్ శ్రీనివాసరావు ఇంట్లో సోదాలు ముగిశాయి. అతను అధికార పార్టీ నేతకు దూరపు బంధువుగా తెలుస్తోంది. అనంతరం బిల్డర్ శ్రీనివాసరావును అదుపులోకి ఈడీ కార్యాలయానికి తరలించారు. శుక్రవారం దేశంలోని వివిధ ప్రాంతాల్లో మరోసారి మెరుపు దాడులు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 40 చోట్ల ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 25 ప్రత్యేక బృందాలుగా హైదరాబాద్ కు వచ్చిన ఈడీ అధికారులు.. ఉదయం నుంచే నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలో పలు సంస్థల కార్యాలయాలు, పలువురి నివాసాల్లో తనిఖీలు చేపట్టారు. సీఎం కేసీఆర్ కుమార్తె, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆడిటర్‌గా వ్యవహరిస్తున్న గోరంట్ల బుచ్చిబాబు కార్యాలయంలోనూ ఈడీ ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. బుచ్చిబాబు దోమల్‌గూడలోని శ్రీ సాయికృష్ణ రెసిడెన్సీలో గోరంట్ల అసోసియేట్స్ పేరుతో సంస్థను నిర్వహిస్తున్నారు. కవితకు 2009 నుంచి వ్యక్తిగత ఆడిటర్‌గా బుచ్చిబాబు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. దీంతో కవితకు సంబంధించిన జాగృతి కార్యాలయం, ఆమె వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విషయాలపై బుచ్చిబాబును అడిగి తెలుసుకున్నట్లు, వాటికి సంబంధించిన పత్రాలను సేకరించినట్లు సమాచారం. కాగా, మరికొందరు రాజకీయ ప్రముఖులకు కూడా బుచ్చిబాబు ఆడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. పలు సంస్థలకు డైరెక్టర్‌గా ఉన్నారు. దీంతో ఆయా సంస్థలను ఎప్పుడు స్థాపించారు? పెట్టుబడులు, నిధుల మళ్లింపు వంటి అంశాలపై నాఈడీ ఆరా తీసినట్లు తెలిసింది. ఈడీ అధికారులు తొలుత గోరంట్ల అసోసియేట్స్ ఉద్యోగి, అంబర్‌పేట డీడీ




కాలనీకి చెందిన శ్రీధర్ ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. వివిధ కంపెనీలకు చెందిన పత్రాలను స్వాధీనం చేసుకొని.. వాటి ఆధారంగా బుచ్చిబాబును ప్రశ్నించారు. శుక్రవారం అర్ధరాత్రి వరకూ సోదాలు కొనసాగాయి. కవితకు నోటీసులు ఇచ్చారంటూ ప్రచారం జరిగింది. కవితకు కరోనా సోకడంతో ప్రస్తుతం ఆమె క్వారంటైన్‌లో ఉన్నారు. దీంతో ఆమె సహాయకులకు నోటీసులు ఇచ్చారంటూ వార్తలు వెలువడ్డాయి. కానీ, ఈ ప్రచారాన్ని కవిత ఖండించారు. ఢిల్లీలో వైసీపీ ఎంపీ మాగుంట నివాసంలోఈ కుంభకోణంలో ప్రమేయమున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి కూడా బుచ్చిబాబు సీఏగా వ్యవహరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శ్రీనివాసులురెడ్డి నివాసంలోనూ సోదాలు జరిపిన విషయం తెలిసింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసమైన 91, లోధి ఎస్టేట్ బంగ్లాకు ఉదయం చేరుకున్న ఈడీ అధికారులు.. సాయంత్రం దాకా సోదాలు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కాగా, ఇప్పటివరకు తమ తనిఖీల్లో లభించిన ఆధారాల మేరకు ఈడీ అధికారులు హైదరాబాద్‌లో పలువురికి నోటీసులు జారీ చేసినట్లు, వారిని ప్రశ్నించనున్నట్లు తెలిసింది. అయితే నోటీసుల జారీకి సంబంధించి ఈడీ అధికారులు మాత్రం అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు.

### అనాథ బాలికకు అండగా

## నిలిచిన మంత్రి కెటిఆర్

- ఇంజనీరింగ్ వరకు చదువుకు ఆర్థిక సాయం
- వెండి రాఖీ కట్టి ఆత్మీయత చాటిన బాలిక

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** ఆడపిల్లల విద్య విషయంలో అండగా ఉండేందుకు ఎప్పుడు ముందుండే టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తన మంచి మనసుతో నిరుపేద విద్యార్థిని



జీవితాన్ని నిలబెట్టారు. తల్లిదండ్రులు లేని రుద్రరచన అనే ఇంజనీరింగ్ విద్యార్థిని చదువుకు అవసరమైన సహాయం చేసి ఆమె ఇంజనీరింగ్ పూర్తి అయ్యేలా చూశారు. అయితే తన ఇంజినీరింగ్ విద్య పూర్తయ్యేందుకు సహకరించిన కేటీఆర్ పట్ల రుద్ర రచన - మిగతా 2లో





### సాహితీ సృజన కారుల ఆత్మ బంధువు

## నిజాం వెంకటేశం

ముఖ్యమంత్రి సంతాప సందేశం

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** సాహితీ సృజన కారుల ఆత్మ బంధువు, సాహితీవేత్త, నిజాం వెంకటేశం మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. పేదరికంలో వున్న తెలంగాణ రచయితలు కవుల బాగోగులను కనిపెట్టుకుంటూ, వారికి చేదోడు 9వాదోడుగా వుంటూ, తెలంగాణ సాహిత్యం పట్ల నిజాం వెంకటేశం కనబరిచిన ఆత్మీయతానుబంధం గొప్పదని సిఎం అన్నారు. వారి మరణం సాహిత్య రంగానికి తీరని లోటని,. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## క్వీన్ ఎలిజబెత్ పార్థీవ దేహానికి ముర్ము శ్రద్ధాంజలి



**లండన్,సెప్టెంబర్19:** బ్రిటన్ రాణి ఎలిజబెత్ అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. బకింగ్ హామ్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ముర్ము.. కింగ్ ఛార్లెస్ 3ను కలుసుకున్నారు. అనంతరం లాన్‌కాస్టర్ హౌజ్‌లోని నివాళి పుస్తకంలో ద్రౌపది సంతకం చేశారు. ఆ తర్వాత వెస్ట్ మినిస్టర్ హాల్‌లోని క్వీన్ ఎలిజబెత్ పార్థీవ దేహానికి ముర్ము శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్రపతి ముర్ము క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు శనివారం లండన్ చేరుకున్నారు. క్వీన్‌కు తుది వీడ్కోలు పలికేందుకు దాదాపు వివిధ దేశాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, జపాన్ చక్రవర్తి నరుహితో, చైనా ఉపాధ్యక్షుడు వాంగ్ క్విషాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసోలు అంత్యక్రియల్లో పాల్గొంటారు.

## చేనేత సంక్షేమానికి కృషి చేస్తా

- జౌళి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రవీణ్ బాధ్యతలు

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ మరమగ్గాల, జౌళి అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ గూడూరి ప్రవీణ్ అన్నారు. రాష్ట్ర మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో ఆయన మరమగ్గాల, జౌళి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా - మిగతా 2లో



## ప్రజానాడి



### ప్రజల భాగస్వామ్యంతో

## గుణాత్మక అభివృద్ధి

అభివృద్ధిలో ముందున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే

కేంద్రం తీరు అభివృద్ధికి విఘాతం అన్న హరీష్ రావు

**సిద్దిపేట,సెప్టెంబర్19(ప్రజామంటలు):** ప్రజాప్రతినిధుల సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలోని పట్టణాలు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందుతున్నాయని మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు. అభివృద్ధితో సమాంతరంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని చెప్పుకోవడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అభాగ్యులకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఆసరా పింఛన్లు అందజేస్తున్నదన్నారు. కేంద్రం అనని విధాలుగా సహకరించి ఉంటే తెలంగాణ ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేదని ఆయన ఆర్ఎన్ఎ ప్రతినిధితో అన్నారు. దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరించడంలో గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



ముందువరుసలో ఉన్నారు. దళిత బంధు కార్యక్రమాన్ని అమలు చేసి జిల్లాలో 495 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 10లక్షల రూపాయల చొప్పున సాయం అందజేసి వారి ఆర్థిక సాధికారతకు బాటలు వేశారు. దశలవారీగా - మిగతా 2లో

### బాధాతప్త హృదయంతో సాహితి మేరు పర్వతం

## నిజాం వెంకటేశంకు అశ్రు నివాళులు

నేడే ఆయన అంతిమ యాత్ర.

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** సాహితీవేత్తగానే కాకుండా, మహోన్నత మానవతా హృదయంతో అందరి నోట్లో నాల్లికలా ఉంటూ, ఎందరికో దారి చూపిన మహనీయుడు నిజాం వెంకటేశం ఆదివారం 19వతేదీన కుటుంభాన్ని, సాహితి మిత్రులను వదిలి నింగికెగడం మింగుడు పడని సత్యం. సాయంత్రం 6 గంటల వరకు మాట్లాడుకొంటూ ఉన్న నిజాం, నిజంగానే మనకు అందకుండా, కుటుంభ సభ్యుల మద్యలో నుండి ఎవరికి అందని సుదూర తీరాలకు వెళ్లిపోయారనేది నిజం. నిజాం వెంకటేశం వ్యక్తిత్వాన్ని వర్ణించడానికి,






ఆయన వితరణశీలతను చెప్పడానికి భాష సరిపోదేమో. సిరిసిల్లాలో జన్మించినా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అందరూ, అన్నీ రకాల, సిద్ధాంతాల, అన్నీ సాహితీ ప్రక్రియల సాహితీవేత్తలతో కలగలిసి మేదిలిన మహనీయుడు. అదిలాబాద్లోని - మిగతా 2లో

## బాధాతప్త హృదయంతో సాహితీ మేరు పర్వతం
# నిజాం వెంకటేశంకు అశ్రు నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

సదాశివ నుండి అటు శ్రీకాకుళం కాళీపట్నం రామారావు వరకు, రాయలసీమ చంద్రశేఖర్ నుండి ఉత్తరాంధ్ర కవుల వరకు ఆయన వెన్నలాంటి మనసును, ఆయన ఆతిత్యాన్ని స్వీకరించినవారే. ఆయనతో సాహితి గోష్టులు నిర్వహించినవారే. ఆయన మనసు పసి మనసుతో



సమానం. ఆయన తన తల్లిని 92 ఏళ్ల వయసులో కూడా అహర్నిశలు కాపాడుకొంటూ, ఆమె ఈ సంవత్సరం ఆగస్ట్ 31న, వినాయక చవితి రోజున మరణిచడాన్ని జీర్ణించుకోలేని పసి హృదయం వెంకటేశం గారిది. ఆమె ఇంకా తన కళ్ళలో కదలాడుతుందని, ఆమెను మరిచిపోలేక పోతున్నానని అంటూనే, ఆమె జ్ఞాపకాలతో మిత్రుల రచనల పుస్తకాన్ని ఆవిష్కరించిన వారం రోజులకే, ఆమె వెనుకే అమ్మా, నేను వస్తున్నానంటూ వెళ్లిపోవడం ఆ కుటుంభంలోనే కాదు, తెలంగాణ సాహితి రంగంలోనే గొప్ప విషాదం.

ఆయన అంతిమ యాత్ర పద్మారావు నగర్‌లోని ఆయన ఇంటి నుండి మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభ కానున్నట్లు సాహితి మిత్రులు ప్రకటించారు. ఆయన జ్ఞాపకాల గుర్తులను 5వ పేజీలో చూడవచ్చు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఏ దాడుల కలకలం

**40 చోట్ల విస్తృత తనిఖీలు**

**నలుగురిని అదుపులోకి తీసుకున్న అధికారులు**

**26మందిపై కేసులు నమోదు**

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** తెలుగు రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తు సంస్థ సోదాలు కలకలం రేపాయి. ఉగ్రవాదులను ప్రోత్సహించడం ద్వారా దాడులకు తెగబడే అనుమానాలతో తనిఖీలు చేపట్టారు. పాపులర్ ఫ్రంట్‌ఆఫ్ ఇండియా కేసులో.. తెలుగు రాష్ట్రాల్లో 40 చోట్ల అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉగ్రమూలాలు ఉన్నాయనే కోణంలో దేశవ్యాప్తంగా పీఎఫ్ఐ శిక్షణా కార్యక్రమాలపై నిఘా పెట్టిన అధికారులు.. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో 26 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.రెండు రాష్ట్రాల్లోవిస్తృత తనిఖీలు నిర్వహించారు. రాష్ట్రంలో 38 చోట్ల సోదాలు చేశారు. హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. సూరారం సాయిబాబా నగర్‌లోని జమియా తలిముల్‌ఇస్లాం మదరసాలో సోదాలు నిర్వహించారు. కంప్యూటర్ హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఓ ఉపాధ్యాయుడిని పీఎఫ్ఐ సభ్యుడిగా గుర్తించి.. అతడి సెల్‌ఫోన్‌స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా 23 చోట్ల జల్లెడ పట్టారు. నగరంలోని కంఠేశ్వర్‌కు చెందిన ఓ వ్యక్తిని.. ఈ నెల 19న విచారణకు హాజరుకావాలని నోటీసులు అందించారు. ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారంలో ఓ యువకుడి ఇంట్లో సోదాలు చేపట్టి.. రెండు ఫోన్లనుపాస్‌పోర్ట్, బ్యాంకు ఖాతా పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్? జిల్లాలోనూ దాడులు జరిగాయి. ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్ కాలనీలో ఓ ఇంట్లో తనిఖీలు చేపట్టారు. నిజామాబాద్ నుంచి వచ్చి కొంతకాలంగా నివాసం ఉంటున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిర్మల్ జిల్లాలోనూ రెండుచోట్ల



విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. భైంసాలోని మదీనా కాలనీలో కొందరి ఇళ్లలో సోదాలు నిర్వహించి పీఎఫ్ఐ సంస్థ శిక్షణ కార్యక్రమాలపై ఆరా తీశారు. జగిత్యాల జిల్లాలో భారీ భద్రత నడుమ ఏడుచోట్ల ఏకకాలంలో ఎన్ఐఏ సోదాలు జరిపింది. టవర్ సర్కిల్‌లోని కేర్ మెడికల్‌లో తనిఖీలు చేపట్టేందుకు నాలుగు వాహనాల్లో అధికారులు వచ్చారు. దుకాణం తాళాలు పగులకొడుతుండగా మహిళలు అడ్డుకున్నారు. స్థానిక పోలీసుల సహకారంతో యజమానిని పిలిపించి తాళం తెరిపించారు. అనంతరం దుకాణంలోని సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించారు. అనుమానితుల ఇళ్లలోనూ తనిఖీలు చేశారు. వారి నుంచి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్‌లోనూ ఓ ప్రాంతంలో సోదాలు నిర్వహించారు. ఉగ్రమూలాలు ఉన్నాయనే ఆధారాలతో సోదాలు చేపట్టడం కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, కర్నూలు జిల్లాల్లోనూ జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంనకు చెందిన ఇలియాస్.. అతడి మిత్రుల ఇళ్లలో సోదాలు చేశారు. తనిఖీల కోసం వచ్చిన అధికారులను ఇలియాస్ బంధువులు, మిత్రులు అడ్డుకోగా.. పోలీసులు వారికి నచ్చజెప్పారు. ఎన్ఐఏ అధికారులు అనుమానితుల ఇళ్లలో తనిఖీలు చేసి సెల్‌ఫోన్, డైరీ స్వాధీనం చేసుకున్నారు. ఇలియాస్ రెండు నెలలుగా కనిపించడం లేదని కుటుంబసభ్యులు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. నంద్యాలలో సోషల్ డెమాక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యుల నివాసాల్లో ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. సోదాలకు వ్యతిరేకంగా.. కొందరు ఆందోళనకారులు నినాదాలు చేయగా.. పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.పీఎఫ్ఐ కేసులో భాగంగా జరిపిన తనిఖీల్లో పలు కీలక దస్త్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు రూ.8 లక్షల 31 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఉగ్రవాద కార్యకలాపాలకు క్యాంపులు పెట్టి శిక్షణ ఇవ్వడం, మత కలహాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు గుర్తించారు. నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని ప్రకటించిన అధికారులు.. మరో 26 మందిపై కేసు నమోదు చేశామని తెలిపారు.



## మునుగోడు కోసమే
# గిరిజన రిజర్వేషన్ల డ్రామా

**ఎనిమిదేళ్లుగా ఎందుకు అమలు చేయలేదు**

**రాష్ట్రానికి హక్కున్నా ఎందుకు పట్టించుకోలేదు**

**బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ విమర్శలు**

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** గిరిజనుల రిజర్వేషన్లపై కేసీఆర్ డ్రామాలాడుతున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా ఎందుకు మిన్నకున్నారని అన్నారు. తాను చేయలేని పనులను కేంద్రంపై నెట్టి విమర్శించడం కెసిఆర్ అలవాటు చేసుకున్నారని మండిపడ్డారు. బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్ల అమలుపై రాష్ట్రాకు స్వేచ్ఛ ఉందని అన్నారు. రాష్ట్రంలో అమలయ్యే జీవోలన్నింటికి కేంద్రం ఆమోదం ఉందా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ హయాంలో ఒక్క జీవోతో రిజర్వేషన్లు పెంచారని లక్ష్మణ్ అన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు జీవో తోనే అమలైతే 8 ఏళ్ల నుంచి జీవో ఎందుకు ఇవ్వలేదని కేసీఆర్‌ని లక్ష్మణ్ ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికలు వస్తున్నాయనే గిరిజన రిజర్వేషన్ల అంశాన్ని కేసీఆర్ తెరపైకి తెచ్చారని, వారిని మోసం చేసేందుకు రిజర్వేషన్ల నాటకమని లక్ష్మణ్ తెలిపారు. రిజర్వేషన్లను పెంచడమే కాకుండా దానిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే అని వెల్లడించారు. లేకపోతే దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కేసీఆర్, కాంగ్రెస్ ఒక్కటేనని, ఎన్ని అవినీతి పార్టీలు ఏకమైన ప్రజలు మోడీ వైపునే ఉన్నారని స్పష్టం చేశారు. కేసీఆర్ ఎన్ని బంధులు తీసుకువచ్చిన రాష్ట్రంలో టీఆర్ఎస్ బంద్ కావడం ఖాయమని లక్ష్మణ్ తెలిపారు.

## బిజెపి అధికారంలోకి రాగానే
# డంపింగ్ యార్డు తరలింపు

**జవహర్‌నగర్ వాసులకు బండి సంజయ్ హామీ**

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దమ్మాయిగూడ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డ్‌తో ఇక్కడి ప్రజల ఆరోగ్యం చెడిపోతోందని, సమస్య పరిష్కారానికి పాదయాత్ర పూర్తయిన తర్వాత తానే వచ్చి పోరాడుతానని చెప్పారు. టీఆర్ఎస్ నేతలను పట్టుకొచ్చి డంపింగ్ యార్డు వద్ద కట్టేయాలని, అప్పుడే ఈ ప్రాంతంలోని లక్షలాది మంది ప్రజలు పడుతున్న బాధలు వారికి తెలుస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏ మాత్రం మానవత్వం ఉన్నా జవహర్ నగర్ డంపింగ్ యార్డు



వద్ద కొచ్చి.. ఇక్కడి ప్రజల బాధలు తెలుసుకోవాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బండి సంజయ్ 'ప్రజా సంగ్రామ యాత్ర' కొనసాగుతోంది. యాప్రాల్ నుండి దమ్మాయిగూడ వరకూ పాదయాత్ర



చేశారు. ఆ తర్వాత దమ్మాయిగూడ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు.

సీఎం కేసీఆర్ అబద్దాల కోరు అని..ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిదేండ్లలో నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎవరికి ఉద్యోగం రాకున్నా..కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ప్రయోజనం లేదన్నారు. కాళేశ్వరం నీటిని కేసీఆర్ ఫామ్ హౌస్ కు సరఫరా చేసుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా టీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు.

# ఐసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**అక్టోబర్ 10 నుంచి ధృవపత్రాల పరిశీలన**

**హైదరాబాద్,సెప్టెంబర్19(ప్రజామంటలు):** తెలంగాణ ఐసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ సోమవారం విడుదలైంది. అక్టోబర్ 10 నుంచి 13 వరకు అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించనున్నారు. అక్టోబర్ 10 నుంచి 15వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించగా.. 18న ఎంబీఏ, ఎంసీఏ అభ్యర్థులకు మొదటి విడుదల సీట్లు కేటాయించనున్నారు. 23 నుంచి ఐసెట్ తుదివిడుత కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగనున్నది. 23 నుంచి 25 వరకు తుదివిడుత వెబ్ ఆప్షన్లు, 28న ఎంబీఏ, ఎంసీఏ తుదివిడుత సీట్ల కేటాయించ నుండగా.. అదేరోజు స్పాట్ అడ్మిషన్ల కోసం మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి జూలై తేదీల్లో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. తెలంగాణ, ఏపీలో 66 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా.. 68,781 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆగస్టు చివరి వారంలో ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి.

# చండీఘడ్ వర్సిటీ కేసుపై 'సిట్'

(మొదటి పేజీ తరువాయి)

వచ్చారు. ఓ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌కు అభ్యంతర కరమైన కొన్ని వీడియోలను షేర్ చేసింది. ఆ వీడియోలను అతను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దీంతో వర్సిటీ గర్ల్స్ హాస్టల్‌లో ఆందోళన చెలరేగింది. వీడియోలను రిలీజ్ చేసిన అమ్మాయిని అరెస్టు చేస్తున్న సమయంలో పోలీసుల్ని హాస్టల్ వార్డెన్ అడ్డుకున్నట్లు తెలిసింది. నిరసన చేసిన విద్యార్థినిలను కూడా ఆమె తిట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం నాలుగు వీడియోలను ఓ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌కు పంపించింది. వర్సిటీ వద్ద ఎటువంటి సూసైడ్ ప్రయత్నం జరగలేదని పోలీసు ఆఫీసర్ నవ్రీత్ సింగ్ విర్క్ తెలిపారు. విద్యార్థుల ఆందోళనలతో అట్టుడుకుతున్న చండీఘడ్ యూనివర్సిటీకి



సెప్టెంబరు 24 వరకు సెలవులను ప్రకటించారు. దీంతో కొంతమంది విద్యార్థులు ఇప్పటికే వర్సిటీ క్యాంపస్‌ను వదిలి ఇళ్లకు వెళ్లిపోయారు. వర్సిటీ హాస్టల్ లోని కొందరు విద్యార్థినుల అభ్యంతరకర వీడియోలను ఓ విద్యార్థిని రహస్యంగా రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కలకలం సృష్టించింది. దీనిపై ఆదివారం వర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలు మిన్నంటాయి. బాధిత విద్యార్థులకు అండగా ఉంటామని ఆప్ ప్రకటించింది. మరోవైపు వీడియోలు తీసిన ఘటనతో సంబంధమున్నట్లుగా భావిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయగా, మరొకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన పంజాబ్ విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్.. నిందితులను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. క్యాంపస్‌లో విద్యార్థులు శనివారం రాత్రి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. స్నానం చేస్తుండగా వీడియోలు తీసి, వాటిని హిమాచల్‌ప్రదేశ్‌లో ఉండే తన బాయ్‌ఫ్రెండ్‌కు ఓ అమ్మాయి పంపినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటిని ఆ అమ్మాయి బాయ్‌ఫ్రెండ్ సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేసినట్టు సమాచారం. అయితే, సదరు విద్యార్థిని తన సొంత వీడియోనే షేర్ చేసిందని పోలీసులు వెల్లడించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విద్యార్థినిని, సిమ్లాలో ఉంటున్న ఆమె బాయ్ ఫ్రెండ్ అరెస్టు చేశామన్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో ముగ్గుర్ని అరెస్టు చేశారు. ఘటనపై పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు. పంజాబ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ మనీషా గులాటీ ఘటన వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకొన్నారు. వీడియోలను ఎవరెవరికి షేర్ చేశారు, ఎక్కడెక్కడ అప్‌లోడ్ చేశారన్న కోణంలో ఫోరెన్సిక్ పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# అనాథ బాలికకు అండగా నిలిచిన మంత్రి కెటిఆర్

**(మొదటి పేజీ తరువాయి)**ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ఆమె చూపిన అభిమానానికి కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. తాను పొదుపు చేసుకున్న డబ్బులతో వెండి రాఖీ తయారు చేయించానన్న రచన, ఆ రాఖీని కేటీఆర్‌కు కట్టింది. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన రుద్ర రచన చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి స్థానిక బాలసదనంలో ఉంటూ జగిత్యాల ప్రభుత్వ బాలికల హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివింది. ఆ తర్వాత హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని స్టేట్ హోమ్‌లో ఉంటూ పాలిటెక్నిక్ విద్య పూర్తి చేసింది. ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా హైదరాబాద్ సీబీఐటీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లో ఇంజనీరింగ్ సీటు సంపాదించింది. అయితే తల్లిదండ్రులు లేని రుద్ర రచన తన ఇంజనీరింగ్ ఫీజులు చెల్లించలేక పోయింది. రుద్ర రచన ఆర్థిక ఇబ్బందులను సామాజిక మాధ్యమాల ద్వారా 2019లో తెలుసుకున్న కేటీఆర్, ఆమెను ప్రగతి భవన్ పిలిపించు కొని ఇంజినీరింగ్ చదువు పూర్తి అయ్యేందుకు అవసరమైన ఖర్చులను భరిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రుద్ర రచన ఇంజినీరింగ్ ఫీజులు, హాస్టల్ సంబంధిత ఖర్చులను కేటీఆర్ వ్యక్తిగతంగా భరించారు. కేటీఆర్ ఆర్థిక సహాయంతో ఇంజినీరింగ్ చదువుతున్న రుద్ర రచన, ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో నాలుగు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాన్ని సాధించింది. ఈ సందర్భంగా ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను రుద్ర రచన కలిసింది. ఆమె చదువు, ఉద్యోగాల విషయం తెలుసుకుని కేటీఆర్ సంతోషపడ్డారు. తనకంటూ ఎవరూ లేకున్నా ఆత్మ విశ్వాసంతో రుద్ర రచన జీవితంలో విజయం సాధించిందని మెచ్చుకున్నారు. తల్లిదండ్రులు లేని తనకు మంత్రి కేటీఆర్ ఒక అన్నగా అండగా నిలబడ్డారని, తన కల సాకారం కోసం తండ్రిగా తపించారని రచన భావోద్వేగానికి లోనయింది. ఈ సంవత్సరం రాఖీ కట్టాలనుకున్నా నని అయితే కేటీఆర్ కాలికి గాయం అయిందన్న విషయం తెలుసుకుని బాధపడ్డానని రుద్ర రచన చెప్పింది. తాను పొదుపు చేసుకున్న డబ్బులతో వెండి రాఖీ తయారు చేయించానన్న రచన, ఆ రాఖీని కేటీఆర్‌కు కట్టింది. రచన మాటలకు, అభిమానానికి మంత్రి కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. రచన చేత రాఖీ కట్టించుకున్న తాను, ఆమె జీవితంలో మరింత స్థిరపడేందుకు చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జీవితంలో అనేక కష్టాలు ఎదుర్కొని వాటిని సవాలుగా స్వీకరించి నాలుగు కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన రచన యువతరానికి ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసి సివిల్ సర్వెంట్ కావాలన్నా తన లక్ష్యానికి అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. రచన చివరి సంవత్సరం ఇంజినీరింగ్ ఫీజు, హాస్టల్ బకాయిలను కొరకు అవసరం అయినా మొత్తం నగదు సహాయాన్ని సోమవారం కేటీఆర్ అందించారు.



## తెలంగాణలో వైభవంగా
# బతుకమ్మ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా వైభవంగా నిర్వహిస్తున్నది. ఈ నెల 25 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో నిర్వహణపై బీఆర్‌కే భవన్‌లో సమన్వయ సమావేశం జరిగింది. భేటీలో ప్రభుత్వ సలహాదారు రమణాచారి, సీఎస్ సోమేశ్‌కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఆయాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఎల్‌బీ స్టేడియం, నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మ లోగోలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 3న ట్యాంక్‌బండ్ వద్ద సద్దుల బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయన్నారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల న్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. బతుకమ్మ పండుగపై ఆకర్షణీయమైన డిజైన్లతో మెట్రో పిల్లర్లను అలంకరించాలని అధికారులను ఆదేశించారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్లు చెప్పారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తామని డీజీపీ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో
# అసెంబ్లీ సీట్ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌లో కోర్టును కోరారు. పిటిషన్‌లో తెలంగాణ, ఏపీ, కేంద్రం, ఈసీని ప్రతివాదులుగా చేరారు. ఈ మేరకు విచారణ జరిపిన జస్టిస్ జోసెఫ్, జస్టిస్ హృషికేశ్ రాయ్ ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పిటిషన్‌కు జత చేయాలని ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించింది.

# ప్రజల భాగస్వామ్యంతో గుణాత్మక అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని అర్హులందరికీ ఈ పథకం వర్తించేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఆనాడు తెలంగాణలో సమస్త జనులు ఏకమై చేసిన పోరాట చరిత్రను వక్రీకరిస్తూ, ఆనాటి త్యాగధనుల ఆశయాలకు విరుద్ధంగా మతపిచ్చి మంటలు రేపాలని విచ్ఛిన్నకర శక్తులు కుట్రలు చేస్తున్నాయన్నారు. సిద్దిపేట పట్టణానికి 20కి పైగా జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం మనమంతా గర్వపడాల్సిన విషయం. హుస్నాబాద్, గజ్వేల్ పట్టణాలకూ జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని హరీష్ రావు ప్రశంసించారు. గుంతల దారులు, మట్టి రోడ్ల స్థానంలో నేడు విశాలమైన తారు రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. ఆ ఫలితంగానే జిల్లాలో 286 కిలోమీటర్ల రెండు వరుసల రహదారులు నిర్మాణమయ్యాయి. 22 కిలోమీటర్ల నాలుగు వరుసల రహదారి, సిద్దిపేట చుట్టూ 74 కిలోమీటర్ల రింగు రోడ్డు, గజ్వేల్ పట్టణం చుట్టూరా 22 కిలోమీటర్ల రింగు రోడ్డు అందుబాటులోకి రాను న్నాయి. అదే విధంగా సిద్దిపేట జిల్లా కేంద్రం మీదుగా మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారి, సిరిసిల్ల- జనగామ జాతీయ రహదారి పనులకు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభం కాబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి సిద్దిపేట జిల్లాలో 3వేల 700 కిలోమీటర్ల నిడివి గల 795 రహదారులు ఉండగా ప్రస్తుతం 5వేల 376 కిలోమీటర్ల నిడివితో 1 వెయ్యి 18 రోడ్లను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.ఒకప్పుడు సిద్దిపేట ప్రాంతానికి పర్యాటక గుర్తింపు లేనేలేదు. ఊహించని స్థాయిలో సిద్దిపేట జిల్లా పర్యాటకంగా అభివృద్ధి సాధించింది. కోటిఅందాలతో ముస్తాబైన సిద్దిపేట కోమటిచెరువు, గజ్వేల్‌లోని పాండవుల చెరువు, హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు, దుబ్బాకలోని రామ సముద్రం చెరువు, ఐలాండ్‌ను తలపిస్తున్న రంగనాయకసాగర్, కనుచూపు మేర జలసంద్రాలుగా కనువిందు చేస్తున్న మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణ శివారుల్లో రూపుదిద్దుకున్న ఆక్సిజన్ పార్కులు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని కొనియాడారు. జిల్లాలో 1లక్షా 94వేల 917 మందికి ప్రతీనెల 41కోట్ల 40లక్షల రూపాయల పింఛన్ డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతున్నది. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటివరకు జిల్లాలో 8వేల 537 మందికి 85కోట్ల 46లక్షల 90వేల రూపాయలు అందించడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టించి ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. జిల్లాకు 15వేల 826 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు 12వేల 216 ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది.

ఇందులో 9వేల 253 గృహ నిర్మాణాలు పూర్తి కాగా 4వేల 702 ఇండ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశం చేయడం జరిగింది. త్వరలోనే మిగితా అర్హులకు ఇండ్లు పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశాము. వచ్చే దసరా నుండి సొంత స్థలం ఉన్నవారికి 3లక్షల రూపాయలను ఇంటి నిర్మాణం కోరకు ప్రభుత్వం తరపున సాయం అందించబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# చేనేత సంక్షేమానికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరమగ్గాలు, జౌళి పరిశ్రమల సమగ్రాభివృద్ధి కోసం జౌళీ రంగాల్లో ఆధారపడిన కార్మికులకు నిరం తరం పని కల్పించడంతో పాటు పవర్‌లూం వస్త్రాలకు మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నారదాసు లక్ష్మణ్‌రావు, బసవ రాజు సారయ్య, టెస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో పాటు రాజన్న సిరిసిల్లకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## "కళాశ్రీ "కి తెలంగాణ కీర్తి పురస్కారం

### గుండేటి రాజుకు ప్రధానం చేసిన మంత్రి ఈశ్వర్

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ అధినేత గుండేటి రాజు



ప్రభుత్వ పురస్కారం ఆందుకున్నారు. జగిత్యాల సుమంగళి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా గుండేటి రాజు కు తెలంగాణ కీర్తి పురస్కారాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.సి. ఎల్.రమణ, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ జి. రవి, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ల సమక్షంలో కళా సాహితీ రంగంలో విశిష్ట సేవలకు గాను కళాశ్రీ గుండేటి రాజుకు తెలంగాణ కీర్తి పురస్కారాన్ని దక్కించుకున్నారు. ఈ పురస్కారం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, టి.వి. సూర్యం, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉజగిరి జమున, కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, ములస్థం లావణ్య, లక్కరాజు శ్రీ లక్ష్మీ, వంగ గీతారెడ్డి, డాక్టర్ శ్యామ్ సుందర్, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## శుభోదయం

### కవిత



నీను శుభోదయం
మబ్బుల్లో నుంచి భానుడు రావడానికి
మనుషుల మబ్బులు తేలిపోవడానికి
చీకటిని ఛేదించి వచ్చే ఉదయం నేను...
వెలుగును పంచే హృదయం నేను
నా రాకతో పనులు ప్రారంభం...
ఎన్నో విజయాలకు నేను ఆరంభం...
నా పేరు శుభోదయం
వస్తాను ప్రతి ఉదయం...
ఉదయిస్తాను,కొత్త రోజు తీసుకొస్తాను...
ఆకాశం నా తండ్రి
భూమి నా తల్లి...
చీకటి,వెలుగులు నా సహోదరులు...
మధ్యాహ్నా,సంధ్యలు
సోదరి మణులు...
కాలం నా సఖుడు
సమయం నా సైనికుడు
సంవత్సరం నా గురువు
వారం,నెల కల్పతరువు
గుడిలో గంటకి
బడిలో గంటకి
నీనే ప్రారంభకుడిని...
దేవాలయంలో గీతాలకి
విద్యాలయంలో ప్రార్థనలకి
నేనే సంగీతాన్ని,మోగించే గీతాన్ని...
సాధకులకి పాఠాన్ని
సోమరులకి గుణపాఠాన్ని
నా రాకతో ప్రవచనాలు
పలకరిస్తాయి...
పనులన్నీ ఎదురు చూస్తాయి...
నేను అభివృద్ధికి సూచిక
పెట్టుబడులకు నైతిక
వినియోగించుకుంటే రక్ష
లేదంటే శిక్ష
శిక్షణలకు సాక్ష్యాన్ని
పొద్దంతా శ్రమకు మోక్షాన్ని...
నేను అస్తమిస్తాను,
ప్రతి ఉదయం మీ ఉద్యమాలకై ఉదయిస్తాను...
అందుకే నా పేరు శుభోదయం...
వస్తాను మీ ఇంటికి ప్రతి ఉదయం...

**కల్వల రాజశేఖర్ రెడ్డి,**
**కవి, రచయిత, గాయకుడు,**
**కరీంనగర్, 9704243959**

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**మల్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** పిల్లల్లో లోప పోషణ స్థాయి తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని సీడీపీవో నర్సింగారాణి అన్నారు. పోషణ మాసంలో భాగంగా బుధవారం మండలంలోని





మద్దుట్ల గ్రామపంచాయతీలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు.లోప పోషణ కలిగిన పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారని అలాంటి వారిపై తల్లిదండ్రులు కూడా దృష్టి పెట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పౌష్టికాహారం, న్యూట్రి గార్డెన్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో కూడిన ఆహార పదార్థాల్లో ఎన్నో పోషక విలువలు ఉంటాయని అలాంటివి తమ పిల్లలకు ఆహారంగా అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశ్రీ, సర్పంచ్ కెల్లేటి మల్లమ్మ, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ రవి, శంకర్, సిఎ సుష్మిత, శైలజ, అంగన్వాడీ టీచర్లు జలజ, అనురాధ, రంగమ్మ, మమత, ఆషాస్ రజిత, నవ్య గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఆసరాతో నిరుపేదలకు ఆర్థిక భరోసా

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ల నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. సోమ వారం జగిత్యాల రూరల్ మండల పరిధిలోని చర్ల పల్లి, కండ్ల పల్లి, హనుమాజి పేట్, పోరండ్ల, బాలపల్లి, హైదర్ పల్లి గ్రామాల్లో కొత్తగా మంజూరైన 771 ఆసరా పెన్షన్ ప్రొసిడింగ్, కార్డ్ లను అదేవిధంగా 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల రూపాయల విలువగల చెక్కులను, 28 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛ న్లు అందజేసి చేయూత అందిస్తోందన్నారు. పేదల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలుప్రవేశపెడుతున్నారన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. అర్హత ఉన్న ఇప్పటి వరకు పింఛన్లు పొందని వారు వైరవీకారులను ఆశ్రయించకుండా మీ సేవ కేంద్రంలో, ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి మహిళ సాధికారిత కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం తెలంగాణ ఆరోగ్య శాఖ, ఆశా వర్కర్ ల పనితీరును అభినందించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ప్యాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,



మండల రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి హెచ్చిఏ జిల్లా మెంబర్ దావ సురేష్, సర్పంచ్ ల ఫోరం చెరుకు జాన్, సర్పంచులు నాదెం రత్నమాల శంకర్, ఎల్ల గంగ నర్సు రాజన్న, ధుమాల తిరుపతి, చందా రజిత శేఖర్, బొడ్డు దామోదర్, సంధ్య రాణి, భూపతి రెడ్డి, రమ్య అంజయ్యా, ఎంపీటీసీ లు ఆరే సౌజన్య తిరుపతి, రెడ్డి రత్న,ఉప సర్పంచ్ లు గణేష్, పద్మ తిరుపతి, రాజ నర్సయ్య, జగన్, రాజీ రెడ్డి, గంగారెడ్డి, సునీత, గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజీ రెడ్డి, పుదరి శ్రీనివాస్, ఆరే రవి, నరేష్, నాగార్జున, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎంపీఓ రవి బాబు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల పోరండ్ల గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త తీట్ల కళ్యాణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు టీఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రెండు లక్షల విలువగల ప్రమాదభీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. సభ్యత్వం కలిగిన టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే టీఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ ఒక టీఆరెస్ పార్టీ అని, రాష్ట్రం లో 60 లక్షల పైచిలుకు మంది తెరాస సభ్యత్వం తీసుకున్నారని, బలమైన కార్యకర్తలు గల పార్టీ టీఆరెస్ పార్టీ అని అన్నారు. కార్యకర్తల ల భీమా కోసం దాదాపు 11 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లిస్తున్న పార్టీ టీఆరెస్ పార్టీ అని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కార్మిక గుర్తింపు కార్డ్ ఉండి ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల వరకు చెల్లిస్తున్న ప్రభుత్వమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రయాణంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని, చేతికి అందివచ్చిన కొడుకు మరణం బాధాకరం అని అన్నారు. కార్యకర్తలకు అండగా టీఆరెఎస్ పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఫాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి,మండల రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, హెచ్సిఏ జిల్లా మెంబర్



దావ సురేష్, సర్పంచుల ఫోరం జాన్, ఎంపీటీసీ ఆరే సౌజన్య తిరుపతి, గ్రామ శాఖ ఆరే రవి, పడిగెల గంగిరెడ్డి దుంపల కరుణాకర్ రెడ్డి, ముద్దం మల్లేశం గొల్లపెల్లి చందు, మెడపట్ల శేఖర్, నక్క హరీష్, జగన్, బోధనపు తిరుపతి కటకం నాగరాజు, కర్నాల శ్రీనివాస్, దేవి రాజలింగం, గొల్లపెల్లి రవి, బొరె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ వాట్సాప్ గ్రూపు సభ్యులు మరియు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధుల

## సహాయంతో నిరుపేద విద్యార్థికి చేయూత

**చిగురుమామిడి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల లో 7వ తరగతి చదువుతున్న కూన రాజు కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో తను స్కూలుకి పొలం ఒడ్ల పై నుండి రోజు దాదాపు రెండు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నాడు. సైకిల్ కొనిచ్చే స్తోమత లేని ఆ కుటుంబానికి మేమున్నాము అంటూ గ్రామ వాట్సాప్ గ్రూపు సభ్యులు మరియు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు వారికి తోచిన సహాయంతో ఆ విద్యార్థికి సైకిల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డు రాకూడదని నిరుపేదల విద్యార్థుల కోసం ముందుకు వచ్చి సహాయం చేసిన దాతలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని విధాల మౌళిక సౌకర్యాలు కల్పిస్తామని అదేవిధంగా విద్యార్థులకు చదువుకు అవసరమైన అన్ని ఉచితంగా దాతల సహాయంతో అందజేస్తున్నామని అన్నారు విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్, ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, గునుకులపల్లి ఉపసర్పంచ్ కూన పోశయ్య ,విద్యా కమిటీ చైర్మన్ మంద శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్



కల్వల రాజేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోలా రామచందర్ రెడ్డి, వాట్సాప్ గ్రూప్ సభ్యులు వసంత, జెల్ల కుమార్, బొమ్మగోని రాజబహుదూర్ గౌడ్, జెల్ల కిషన్, మంద నరేష్, సంపత్, రాజ్, దిలిఫ్, తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యత లేని డబల్ రోడ్డు, సెంట్రల్ డివైడర్

## నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

- కాంట్రాక్టర్ పై, అధికారులపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ను కోరిన జనసమితి జిల్లా అధ్యక్షులు
- కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి పిర్యాదు

**బుగ్గారం సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ దత్తత గ్రామం అయిన బుగ్గారం లో నూతనంగా నిర్మించిన డబల్ రోడ్డు, సెంట్రల్ డివైడర్ పనుల్లో నాణ్యత లోపించిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవినాయక్ కు ప్రజావాణిలో తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. గత జూన్ 16న రహదారులు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగిత్యాల జిల్లా అధికారులకు లిఖితపూర్వకంగా పిర్యాదు చేసినా చర్యలు శూన్యం అయ్యాయని అన్నారు. ఆర్ %ఉ% బి అధికారులు కనీస విచారణ కూడా చేపట్టిన పాపాన పోలేదని జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి వివరించినట్లు తెలిపారు. అధికారులు, స్థానిక నాయకులు సంబంధిత కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఈ పనులను నాణ్యతా లోపంతో నిర్మించారని ఆయన ఆరోపించారు. డాంబర్ (తారు) రోడ్డు, సెంట్రల్ డివైడర్ లు ఎక్కడికక్కడ పగుళు వచ్చి లేచిపోతున్నాయని అన్నారు. పాత రోడ్డును 2ఫీట్ల లోతు త్రవ్వాల్సి ఉండగా ఎలాంటి త్రవ్వకాలు జరుపలేదన్నారు. నాణ్యత లేకుండా సుమారు రెండు అడుగులకు పైగా ఎత్తుగా రోడ్డు నిర్మించడం వలన గ్రామంలోని ప్రజానివాస గృహాలన్నీ లోతట్టు ప్రాంతాలుగా మారాయన్నారు. ఇండ్లలోని మురికి కాలువల నీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ, అనారోగ్యాల పాలు అవుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తగు విచారణ జరిపించి, సంబంధిత కాంట్రాక్టర్ పై, అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని దుర్వినియోగం అయిన కోట్లాది రూపాయల ప్రజా సొమ్మును కాపాడాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ గుగులోతు రవినాయక్ ను కోరారు.

## కళాకారులను సన్మానించిన కలెక్టర్

**జన్నారం సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా



కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లాలోని కళాకారులకు సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో జన్నారంలోని నటరాజ కళాక్షేత్రం మాస్టర్ గాజుల నర్మద ను జిల్లాకలెక్టర్ భారతి హోళీ కేరి ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మరియు జిల్లా ట్రైనీ కలెక్టర్ గౌతమి, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య వర్కర్ల పనితీరు ఆకస్మిక తనిఖీ చేసిన మునిసిపల్ కమిషనర్ జి. గంగాధర్

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** సోమవారం ఉదయం



5.00 గంటలకు ఆకస్మికముగా జగిత్యాల పట్టణములో పారిశుద్ధ్య వర్కర్ల బయోమెట్రిక్ అటెండెన్సును మునిసిపల్ కమిషనర్ జి. గంగాధర్ పరిశీలించారు. ప్రజలు డెంగ్యు భారిన పడకుండా పట్టణములోని అన్ని వార్డులలోని మురికి కాలువలను శుభ్రపరుస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లడం, మాలాథియన్ స్ప్రే చేయించడం, నీటి నిలువలు వున్న చోట ఆయిల్ బాల్స్ వేయడము, ఫాగింగ్ చేయించడం, అంతే కాకుండా ఇంట్లో డెంగ్యు దోమలు తయారుకాకుండా ఉండడానికి ప్రజలకు అవగాహన కల్పించుటకు పారిశుద్ధ్య సానిటరీ ఇన్స్ పెక్టర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్ పెక్టర్లకు మరియు జవాన్లకు ఆదేశాలు మునిసిపల్ కమిషనర్ జారీ చేశారు.

## రైతులను ఇబ్బంది కలిగిస్తున్న గ్రైనేట్ వ్యాపారం

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి లో వ్యవసాయదారులను ఎంతోకాలంగా ఇబ్బంది పెడుతున్న గ్రైనేట్ వ్యాపారులు రోడ్డుపై అడ్డంగా లారీలు నిలుపుతూ ఇదేమిటి అని




ప్రశ్నించగా మా ఇష్టం ఉన్నట్టు చేస్తామని రైతులు బెదిరిస్తున్నారు. రోడ్డుకి అడ్డంగా లారీలు పెట్టు పెద్ద పెద్ద బండరాళ్ళతో రోడ్డుపై పడవేయగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. సైకిల్ మీద వెళ్లే గౌడ కులస్తులను రైతులను ఎన్నో విధాలుగా చెప్పినా కూడా వారిలో మార్పు అనేది రావడం లేదు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## వరస పురస్కారాలతో చిగురుమామిడి కళాకారులు

**చిగురుమామిడి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ సేవా సంస్థ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో హన్మకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో కళామతల్లికి చేసిన సేవకు



గుర్తుగా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీరామోజు రాజ్ కుమార్ కు విశ్వకర్మ జాతీయ కళారత్న పురస్కారం, లంబాడిపల్లె గ్రామానికి చెందిన చందబోయిన పర్శరాములకు విశ్వకర్మ జాతీయ కళాజ్యోతి పురస్కారం, చిగురుమామిడి గ్రామానికి చెందిన కుతాడి కొమురయ్యకు జాతీయ కళారత్న అవార్డులు సంస్థ నిర్వాహకులు అందించడం జరిగింది గురువుల పెద్దల ఆశీర్వాదంతో తోటి కళాకారుల శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో ఇంత గొప్ప జాతీయ అవార్డు పొందినందుకు అవార్డు గ్రహీతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రాలపై కేంద్రం కర్రపెత్తనం పోవాలి!

రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన ఆరు సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. దీనిలో రాష్ట్రానికి వచ్చింది నామమాత్రమే ! అదే సమయంలో అనేక కేంద్ర ప్రాయోజిత పథకాలను రద్దు చేసింది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినా ఫలితం కనిపించడంలేదు. దీంతో అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. అలాగే అనేక కార్యక్రమాల్లో తలదూరుస్తోంది. ఇకపోతే కేంద్రానికి మించి అన్నచందంగా రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. ఇకపోతే ఇటీవల సంక్షోభాలకు మోడీ ఆజ్యం పోస్తోంది. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులకు కూడా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతోంది. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. ఇరు రాష్ట్రాల సిఎంలు వైఎస్, జగన్, కెసిఆర్‌లఉ పదేపదే దీనిపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే చెవిటివాడి ముందు శంకం ఊదినట్లుగా ఉంది. అనేక రంగాలకు రావాల్సిన నిధులకు భారీగా కోతలు పడుతున్నాయి. రుణాలు తెచ్చుకోవడానికి కూడా కేంద్రం అనుమతి ఇవ్వడంలేదు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటుపడు తోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవుతున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసు కుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. మరోసారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ఆ నిధులను త్వరగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవా లని అభ్యర్థించారు. పోలవరం అంచనాలపై



పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి నిధులు తగ్గిపోగా, కనీసం అప్పులు తెచ్చుకోవడంలో కూడా స్వేచ్ఛ లేకుండా పోయింది.ఇదే సమయంలో ప్రభుత్వ గ్యారంటీలతో ఇచ్చిన రుణాలను కూడా మొత్తం రుణ పరిమితిలో చూపించడం వల్ల తొలి త్రైమాసికంలోనే రుణ పరిమితిని దాటిపోయినట్టయింది. మరో అరశాతం రుణం కోసం విద్యుత్, వ్యవసాయరంగాల్లో సంస్కర ణలు అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యత తమదే నని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. తరువాత కాలం లో వందల కొద్దీ వినతులు సమర్పించుకున్నా కూడా కేంద్ర పెద్దలు పట్టించుకోవడమే మానేసారు. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగు తున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబు తోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. ఒక్కో జిల్లాకు ఏటా 50 కోట్లు చొప్పున ఇవ్వాల్సి ఉండగా, మొత్తం రూ.1,050 కోట్లు ఇచ్చిన తరువాత దాని ఊసే విస్మరించింది. రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు..ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసం లోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసా గించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. ఇదే సందర్భంలో తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షించుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్దతరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనిం చాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## త్యాగనిరతి

మగధ దేశంలో శివానందుడు ఒక తప శక్తి సంపన్నుడు వుండేవారు. ఒక గ్రామం శివారులో ఒక ఆశ్రమం నిర్మించుకొని తపస్సు చేసుకుంటూ ఉండేవారు. ఆయనకు ప్రచారం, ఆడంబరాలు, సన్మానాలు, సభలు మొదలైన వాటి పట్ల ఎలాంటి ఆసక్తి లేని నిగర్వి. ఉదయం లేచింది మొదలు దైవారాధనలో, తపస్సులో మునిగి వుండేవారు. ఎవరైనా ఆయనను దర్శించుకునేందుకు వస్తే వారి సమస్యలు విని క్లుప్తంగా ఒకటి రెండు మాటలలో పరిష్కారం చెప్పి ఊరుకునేవారు. చాలా సందర్భాల్లో ఆయన సూచించిన పరిష్కారాలు మంచి ఫలితాలను ఇచ్చేవి. ప్రజలలో ఆయన పట్ల భక్తి మెండుగా వున్నా ప్రజల సంపర్కానికి ఎప్పుడూ దూరంగా ఉండడానికే శివానందులు ఇష్టపడేవారు.

ఒకరోజు శివానందుల వలన తమ దీర్ఘకాల సమస్యలు పరిష్కారం అయ్యాయని ఒక కుటుంబం అనుకోవడం ఆ సమయంలో ఆకాశయానం చేస్తున్న ఇద్దరు దైవదూతలు విన్నారు. శివానందులు ప్రతిఫలంగా ఒక్క పండు కుడా తీసుకోరని ఆ కుటుంబం మాటలు విని ఆయన యొక్క త్యాగనిరతిని,తపసక్తిని పరీక్షించాలని నిర్ణయించుకున్నారు.

వారు ఒక రోజు ఒక మాయా ఏనుగును సృష్టించి ఆ గ్రామంలో వదిలారు.ఆ ఏనుగు పెద్దగా ఘీంకారం చేస్తూ ఆ గ్రామం వీధుల్లో ఇష్టం వచ్చినట్లు పరిగెత్త సాగింది. అడ్డం వచ్చిన మనుష్యులను కుమ్మి వేయడంతో పాటు వస్తువులను, వాహనాలను విసిరెయ్య సాగింది.

ఆ ఏనుగు యొక్క హింసాత్మక ప్రవృత్తికి భయపడి ప్రజలు దూరంగా పారిపోసాగారు. ఇంతలో ఒక బిచ్చగత్తె తన రెండేళ్ళ కొడుకును ఎత్తుకొని ఆ దారి వెంట నడుస్తోంది. హఠాత్తుగా ఆ ఏనుగు ఎదురు



పడేసరికి కంగారు పడి తప్పుకో జూసింది.అయితే ఆ హడావిడిలో ఆ బిడ్డ కిందపడిపోయాడు. బిడ్డ ఏనుగు కాళ్ళ దగ్గర పడి ఉండడం చూసిన ఆ బిచ్చగత్తె హాహాకారాలు చేస్తూ రక్షించమని అందరినీ కొరసాగింది.

తెలిసి తెలిసి, పులి నొట్లో తల పెట్టలేనట్లు ఆ ఏనుగు హింసా ప్రవృత్తి చూసిన ఒక్క కూడా ఆ దరిదాపులకు రావడానికి సాహసించలేదు. దగ్గరగా వచ్చిన ఏనుగు తన పాదం ఎత్తి బిడ్డను తొక్కబోయేంతలో ఆ సమయంలో ఆ దారిన అగ్నిహోత్రానికి కట్టెలు తీసుకొని వెళ్తున్న శివానందులు ఆ దృశ్యాన్ని చూసి గబుక్కున కట్టెల మోపును పక్కన పడేసి ఆ ఏనుగుకు ఎదురుగా వెళ్ళి, బిడ్డను తీసి పక్కన పడేసి ఏనుగు కాలును పట్టుకోబోయారు. మదించి వున్న ఆ ఏనుగు శివానందులను తొక్కి చిదిమేసింది. అది చూసిన అక్కడి వారు భయంతో హాహాకారాలు చేసారు.

అభం శుభం తెలియని ఆ బిడ్డను రక్షించడానికి శివానందులు తన ప్రాణాలను పణంగా పెట్టి, ఏనుగు ముందుకు వచ్చిన వైనం అందరినీ కలచివేసింది. ఈ దృశ్యాన్ని చూసిన దేవదూతలు కూడా శివానందుల త్యాగనిరతిని మెచ్చుకోకుండా ఉండలేకపోయారు. వెంటనే ఆ మాయా ఏనుగు మాయమైపోయింది. వారి ఆశీర్వాదం వలన శివానందులు కూడా నిద్ర నుండి లేచినట్లు లేచారు. ఎదురుగా ప్రత్యక్షమైన దైవదూతలకు నమస్కరించారు.

ఆయనను పరీక్షించడానికే ఆ మాయా ఏనుగును సృష్టించామని, ఈ పరీక్షలో తన ప్రాణాలకు కూడా భయపడకుండా ఇతరుల ప్రాణాలను రక్షించడానికి ముందుకు వచ్చిన శివానందుల త్యాగనిరతి, సేవాభావాన్ని మెచ్చుకొని ఆయనకు శాశ్వత శివసాయుజ్యం లభించేలా వరం ఇచ్చారు.

– సి. హెచ్. ప్రతాప్

హైదరాబాద్, 91468 27505

## చరితార్థుడైన కథానాయకుడు అక్కినేని

### సెప్టెంబర్ 20... తెలుగుజాతి గర్వించ దగిన మహా నటుని జన్మదినం

తెలుగు జాతి గర్వించదగ్గ మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు. అక్కినేనిని నిర్వచించడం ఎవరి తరం? మహా నటుడిని విశ్లేషించడం ఎవరికి సాధ్యం? ఆయన రాసిచ్చిన "అఆలు" దిద్దనంత సులువు కాదు, అంత రంగాన్ని అర్థం చేసుకోవడం, అలుపెరుగని ప్రయాణంలో ఆయన్ని అందు కోవడమే కాదు, అనుసరించడమూ ఎవరికీ సాధ్యం కాలేదు. తెలుగు సినిమా నుంచి అక్కినేని నేర్చుకున్న దానికంటే, నేర్పిపెట్టిందే ఎక్కువ. అందుకే - తెలుగు సినిమా చదివితే అక్కినేని అర్థం కాకపోవచ్చు.. అక్కినేనిని చదివితే మాత్రం తప్పక తెలుగు సినిమా అవగత మవుతుంది. అంతెందుకు పొడిగానో తడిగానో అక్కినేని గురించి చెప్పాలంటే మళ్లీ అక్కినేని రావాలి. లేదా ఆయన వదిలెల్లిన అఆలు జ్ఞాపకాల పలకలపై దిద్దుకోవాలి. తెలుగు చిత్రసీమను దశాబ్దాలపాటు నిరాటంకంగా ఏలిన రాజులు ఇద్దరు. ఒకరు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రాముడు, మరొకరు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. చిత్రసీమలో నటులుగా పోటీ పడినా, జీవితంలో సోదర భావంతో మెలిగిన ఇరువురూ తెలుగు ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. తెలుగు చిత్ర పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ మార్చడంలో ప్రముఖ పాత్ర పోషించాడు అక్కినేని.



పరభాషా చిత్ర పరిశ్రమ నుండి తెలుగు చిత్ర పరిశ్రమని వేరు చేసి, మన పరిశ్రమ ఔన్నత్యాన్ని దేశ విదేశాలకు చాటిన మహా నటుడు, నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత. తన వారసులను పరిశ్రమకు అందించాడు అక్కినేని. స్టేజి నాటకాలలో స్త్రీ పాత్రలతో నటనకు మెరుగులు దిద్దుకునే క్రమంలో నాగేశ్వర్ రావు... ప్రముఖ చిత్ర నిర్మాత ఘంటసాల బల రామయ్యకు విజయ వాడ రైల్వే స్టేషన్ లో తారస పడి, ధర్మపత్ని సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేశారు. 90యేళ్ల జీవితంలో 75 సంవత్సరాలు విభిన్న పాత్రల ద్వారా తెలుగు చిత్రరంగ క్రమానుగత ప్రగతిలో విడదీయ లేని బంధం, అనుబంధం అక్కినేనిది. 1928 సెప్టెంబర్ 20న కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో వెంకట రత్నం పున్నమ్మ దంపతులకు జన్మించిన అక్కినేని, బాల్యం నుంచే నాటకాల మీద అనురక్తి పెంచు కున్నారు. 1941 లో పి.పుల్లయ్య దర్శకత్వం వహించిన ధర్మపత్ని బాల నటునిగా తొలిసారి మేకప్ వేసుకున్నారు.1944లో ఘంటసాల బలరామయ్య నిర్మాత, దర్శకునిగా తెరకు ఎక్కించిన సీతారామ జననంలో, పూర్తి స్థాయి కథా నాయకుడి పాత్ర పోషించారు. 1949లో అన్నపూర్ణను వివాహ మాడిన అక్కినేని.. తెలుగు తమిళ, హిందీ భాషల్లో 256 సినిమాలు చేసిన అనుభవజ్ఞుడు. చివరిగా 1991 లో ఆయన నట జీవితం స్వర్ణోత్సవం సందర్భాన విడుదలైన సీతారామయ్య గారి మనమరాలు, కొత్త, యువ నటుల చిత్రాలతో పోటీపడి బాక్సాఫీసు హిట్ గా నిలిచింది. తన పుత్రుడు అక్కినేని నాగార్జున, మనవడు నాగ చైతన్యతో చివరి సినిమాలో ఆయన కలిసి నటించారు. ఆయన మనం చిత్రంలో సహజ నటనా ప్రతిభను రుచి చూపించారు. 75ఏళ్ళ సినీ ప్రస్తానంలో శరత్ చంద్ర నవల ఆధారిత దేవదాసు (1953)లో భగ్న ప్రేమికుని పాత్రకు జీవం పోశారు. ఈ పాత్రకు ఆ తర్వాత మరెంతో మంది మరిన్ని భాషలలో నటించినా, హిందీ సినిమా నటుడు దిలీప్ కుమార్... అక్కినేని నటించినదే ఒకేఒక దేవదాసు అని ప్రశంసించాడు.

1966లో నవ రాత్రి చిత్రంలో 9 పాత్రలు పోషించి ఔరా! అనిపించారు. 1975 లో భార్య అన్నపూర్ణ పేరు మీద అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించిన అక్కినేని అన్నపూర్ణ బ్యానర్ లో మొదటి సినిమా కళ్యాణి. అన్నపూర్ణ బ్యానర్ లో వచ్చిన మొదటి బ్లాక్ బస్టర్ మూవీ ప్రేమాభిషేకం. 1981 లో వచ్చిన ఈ సినిమా ఓ సంచలనం సృష్టించింది. లైలా మజ్ను, అనార్కలి, బాటసారి, ప్రేమ్ నగర్, ప్రేమాభిషేకం, మేఘ సందేశం లాంటి సినిమాల్లో విషాద పాత్రల్లో, మిస్సమ్మ, చక్రపాణి, ప్రేమించి చూడు వంటి చిత్రాల్లో హాస్యరస ప్రధాన పాత్రలు, మాయా బజార్ లో అభిమన్యునిగా, చెంచు లక్ష్మిలో విష్ణువుగా, భూకైలాస్ లో నారదునిగా, శ్రీకృష్ణార్జున యుద్ధంలో పాండవ మధ్యమునిగా పౌరాణిక పాత్రల్లో మెప్పించారు. అక్కినేని నటించిన తొలి స్వర్ణోత్సవ చిత్రం 1971 లో వచ్చిన దసరా బుల్లోడు. తెలుగులో తొలి ద్విపాత్రాభినయం చేసిన నటుడు అక్కినేని నాగేశ్వరరావు. దాసరి దర్శకత్వం వహించిన ప్రేమాభిషేకం హైదరాబాద్ లో 533రోజులు, నిరంతరాయంగా 365 రోజులు ప్రదర్శితమైన ఒకే ఒక్క తెలుగు సినిమా రికార్డు సొంతం చేసుకుంది.

జయ దేవ, కాళిదాసు, జక్కన, విప్ర నారాయణ పాత్రలు అక్కినేని నటనకు కలికి తురాయిలు. మట్టి మనుషులు, ఒకే ఒక్కడు బుల్లితెర సీరియల్స్ లో నటించి, సమకాలీన నటులకు మార్గ దర్శకులు అయినారు. 1968లో భారత ప్రభుత్వ పద్మశ్రీ, 1988లో రఘుపతి వెంకయ్య అవార్డు, 1989లో రాజ్ కపూర్ స్మారక అవార్డు, 1991 లో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్, 94లో లైఫ్టైమ్ అచీవ్మెంట్, 95 లో అన్నా అవార్డు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, డాక్టర్ ఆఫ్ లెటర్స్, మూడు ఫిల్మ్ ఫేర్, నట సామ్రాట్, కళా ప్రపూర్ణ లాంటి లెక్కలేనన్ని అవార్డులు సొంతం చేసుకున్న మహా నటుడు అక్కినేని. గుడి వాడ కళాశాలకు అక్కినేని ఇచ్చిన బూరి విరాళం తోనే ఏఎన్ఆర్ కళాశాల నామాంకిత అయింది. నటసామ్రాట్ బిరుదాంకితుడుగా నటనా ప్రస్థానంలో ఎన్నో పాత్రల్లో నటించి మరెన్నో మరపు రాని చిత్రాల్లో తనకు మాత్రమే సాధ్యమయ్యే నటనతో అభిమానులను ఆకట్టు కున్నారు. తన 91 వ ఏట 2014 జనవరి 22న తెలుగు జాతి గర్వించ దగిన మహా నటుడు పరమ పదించే వరకు వెండి తెరతో విడదీయ రాని వ్యక్తిగా కొనసాగారు. నట సామ్రాట్ అక్కినేనికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు - అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, సరోజా. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించారు.

అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలు వురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### నిధుల విడుదలలోనూ నిర్లక్ష్యం - కేంద్రం తీరుపై ఎంపి మండిపాటు

**మెదక్,సెప్టెంబర్14:** కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామిని ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతుందని టిఆర్ఎస్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ధాన్యం



సేకరణపై పార్లమెంట్ వేదికగా పోరాడినా కేంద్రంలో చలనం కానరావడం లేదని ఎంపి అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహర కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్ననేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. జీఎస్టీ బకాయిలు సహా రాష్ట్రానికి రావాల్సిన నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరిపై పార్లమెంటు లోపల, వెలుపల నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. టిఆర్ఎస్ ఎంపిలు పార్లమెంట్ వేదికగా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటికైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీతి ఆయోగ్ కింద మిషన్ భగీరథకు కేటాయించిన నిధుల విడుదలలో జాప్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. తెలంగాణకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇతర నిధులన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## లిఫ్ట్ ఇచ్చిన పాపానికి.. ప్రాణాలు తీసి బైక్‌తో పరారీ!

**ఖమ్మం,సెప్టెంబర్19:** లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి ప్రాణాలు తీసి పరారయ్యాడు ఓ దుండగుడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం వద్ద చోటు చేసుకున్నది. వలభి సమీపంలో ఓ దుండగుడు ద్విచక్ర వాహనారుడిని లిఫ్ట్ అడగ్గా.. లిఫ్ట్ ఇచ్చాడు. ఆ తర్వాత ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా దుండగుడు ఇంజక్షన్ ఇచ్చాడు. ఆ తర్వాత బైక్‌తో పరారయ్యాడు. మృతుడిని చింతకాని మండల వాసి జమాల్ సాహెబ్ (40)గా గుర్తించారు. దుండగుడు గుర్తుపట్టకుండా మాస్క్ ధరించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన జిల్లాలో కలకలం సృష్టిస్తున్నది.

## గాంధీ మాటకు అర్థం ఏమిటి?

గాంధీ పరిబార్ ప్రథమే గాంధీర్ బ్యబసా(గుజరాటీతే గాంధీ శబ్దేర్ అర్థ ముదీ) కరిత్-ఏఇరూపే జానా ఆఛే.
కింతు ఆమార్ పితామహ్ హయితే తిన్ పురుష్
కయేక్ టి కథియాఓవాడ్ రాజ్యేర్ దేఓయాన్ ఛిలేన్
ఈ నాలుగు పంక్తులు బెంగాలీ భాషవి.క్రింద అను వాదం:
గాంధీ పరివారం ప్రథమంగా గాంధీల వ్యాపారం(గుజరాతీలో గాంధీ శబ్దపు అర్థం కిరాణా సరుకుల కొట్టు) చేసేది-ఈ రూపంలో తెలుస్తున్నది.కానీ మా పితామ హుని నుంచి ముగ్గురు పురుషులుకొన్ని కథియావాడ్ రాజ్యపు దివానులై వుండిరి.( 13-08-2022)
గాంధీ బంశ్ జాతత్ బనియా, ఆరు బోధ్ కరో ఆదితే
తేఓలోక్ ఖుచ్ రా మాలర్ ముదీ ఆఛిల్. కింతు మోర్
కకా దేఉతార్ తిని పురుష్ పూర్బరే పరా తేఓలోక్
కథియవారర్ దేశీయ్ రాజ్య బిలాకత్ ప్రధాన్ మంత్రీ
హై రాజ్య పరిచాలనా కరి ఆహిఛే(ఇది అస్సామీస్)
గాంధీవంశంజాతిలోబనియామరియుబహుశఃఆదిలో
వారు కిరాణా సరంకుల వ్యాపారులుండిరి.కానీ మా
తాతబాబతుముగ్గురుపురుషులపూర్వంనుంచివారు
కథియవార్ దేశీయరాజ్యవిభాగాల్లో ప్రధానమంత్రులు
ఐ రాజ్య పరిపాలన చేయుచు వచ్చిరి(ఇది తెలుగు) (14-08-2022)
**75ఏండ్ల స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు.**
తెలుగు భాష లోని పొట్టి అక్షరాల తర్వాత (సున్నా లేనటువంటి)" గు,డు,ను "లు వచ్చిన ధాతురూపాలు తప్ప" కు,చు,టు,తు,పు,జు,దు,బు,ము,యు,రు,లు, ఞు,వు,సు"లతో కూడిన రూపాలు లేవని గమనించా. ఇది ఇంతకుముందు




ఎవరి దృష్టికైనా వచ్చిందా లేదా అని నా సందేహం!

**ఉదాహరణలు చూద్దాం:**
1అగు2తగు3తెగు4నగు5డిగు6దిగు..."గు"వున్నవి
.1ఇడు.3చెడు.3 పడు.4విడు..."డు" వున్నవి
.1అను.2కను.3 కొను.4చను.5తిను6.మను7.విను..."ను" వున్నవి. కాస్త ఆలోచించ మనవి
**ఇవాళ మహాత్మాగాంధీ గారి మాటలు:**
గాంధీ కుటుంబ్ ప్రథమ్ తో గాంధియాణానో వేపార్
కర్ నారు హెూయ్ ఏమ్ జణాయ్ ఛే.పణ్ మారా
దాదా ధీ మాండీ నే త్రణ్ పేఢీ థయా తో ఏ కార్ భారు
కర్ తు ఆవేలు ఛే(గాంధీ ఆత్మకథ...గుజరాతీ) గాంధీ కుటుంబం ప్రథమంగా కిరాణా వ్యాపారం చేయుచు ఉండేది అని తెలియుచున్నది.కానీ మా తాత నుంచి తీసుకుని మూడు తరాలు ఐతే అది కారోబార్ చేయుచు వచ్చుచుండినది(తెలుగు సేత)

– నలిమెల భాస్కర్, 15-08-2022



సెప్టెంబర్, 2022, 11వ తేదీన నిజాం వెకటేశం తల్లిగారి దశదిన కర్మ రోజు "మా అమ్మసత్తెమ్మ, స్మృత్యాంజలి పుస్తకావిష్కరణ సందర్భంగా తీసిన ఫోటో, ఆయన పాల్గొన్న చివరి కార్యక్రమం.



బీఎస్ సాహితి సమావేశంలో నిజాం దంపతులు.



టంకశాల అశోక్, బిఎస్‌లతో నిజాం వెంకటేశం.



## ఆత్మలు ఎరగని ఆత్మీయునికి

# అక్షర నివాళులు...

వృత్తి ఏదైనా, ప్రవృత్తినే ప్రధానంగా చేసుకొని, తెలుగు సాహిత్యంలో అటు కారా మాస్టర్ నుండి ఇటు చేరా వరకు, మరో వైపు అలిశెట్టి నుండి సుద్దాల అశోక్ తేజ వరకు అందరికీ స్నేహితునిగా, హితునిగా అన్నివేళల అందుబాటులో ఉన్న నేస్తం. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ సాహిత్యానికి సమున్నత గౌరవం, స్థానం కల్పించడంలో దశాబ్దాల పాటు కృషిసల్పిన ధీరుడు. మాటలకందని మహామనీషి, ఆపదలో ఆడుకొనే ఆత్మీయుడు, మానవతామూర్తి, నిలువెత్తు సాహితీ వేత్త, నెలవిడిచి నింగికేగిన నవాబు, నిజాం వెంకటేశం యాదిలో మిత్రుల ఆప్త వాక్యాలు ఆయన చేతిని అందుకొని సాహితీకారులౌ ఎందరో, అందుబాటులో ఉన్న సాహితిమిత్రుల స్పందన, ఈ రోజు నుండి ప్రారంభిస్తున్నాం. మరి కొందరి స్పదనలు రేపటి సంచికలో....

-సంపాదకులు.

## ప్రాణ స్నేహితుడు నిజాం వెంకటేశం

నిజాం వెంకటేశం ప్రాణ
స్నేహితుడు
హృదయంలో హృదయమై
ప్రాణంలో ప్రాణమై
జీవితంలో జీవితమై
ఆత్మలో ఆత్మయై
కలిసిమెలిసి జీవితం
నిజాం వెంకటేశం
...
నిజాం వెంకటేశం!
ఇంత అకస్మాత్తుగా
వెళ్లిపోయావేమిటి?
నీ గురించి ఏమని రాయను.
1978లో కలుసుకున్నప్పటినుండి
మన సాహిత్య వ్యాసంగం
మన జీవితాలు
ఎంతగా పెనవేసుకొనిపోయాయి
నువ్వు - నేను వేరనుకున్నామా!
ఎన్ని ఒడుదుడుకులు
ఎదుర్కొన్నామో
ఎన్నెన్ని ఆశలు
ఎన్నెన్ని కలలు కన్నాము
ఈ జీవితం మారాలని
ఈ సమాజం మారాలని
దోపిడీ పీడన లేని
అన్యాయాలు, అక్రమాలు లేని
సమసమాజ నిర్మాణం కోసం
మనం ఎన్ని కలలు కన్నాము
ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నాము
నీకు తెలుసు - నాకు తెలుసు.
ఆ ఉద్యమానికి తెలుసు.
ఆనాటి చరిత్ర కాలానికి తెలుసు
ఒకటా రెండా!
నువ్వు ఎన్ని రంగాల్లో కృషి చేశావు.
ఏమని చెప్పను?
సాహితీవేత్తలకు
అన్నివిధాలుగా సహకరించావని
చెప్పనా!
ఆర్థికంగా ఆదుకున్నావని చెప్పనా!
నైతికంగా మద్దతుగా నిలిచాడని
చెప్పనా!
సాహిత్యానికి దశాబ్దాలపాటు
ఇంటికి నిట్టాడై నిలిచాడని చెప్పనా!
కొత్త పుస్తకం ఏది వచ్చినా
అందరికి
కొని ఇచ్చావని చెప్పనా!
అలిశెట్టి ప్రభాకర్‌కు ఎన్ని చేశావు!
నలిమెల భాస్కర్‌కు బహుభాషా
కోవిదుడుగా
ఎంత చేశావు
జూకంటి జగన్నాథం జీవితంలో
జీవితమై
ప్రాణంలో ప్రాణమై
సాహిత్యకారుడిగా
ఎదిగించావని చెప్పానా!
కరీంనగర్ భోజుడిగా
చేతికి ఎముక లేకుండా
చేయూతనందించావని చెప్పనా!
1977లోనే సిరిసిల్ల తంగళ్లపల్లిలో
గద్దర్‌తో సభలు పెట్టావని చెప్పనా!
సృజన సాహితీ మిత్రులకు
చేయూత నందించావని చెప్పనా!
సృజనను పరివ్యాప్తం చేయడంలో
పాలుపంచుకున్నావని చెప్పనా!
మినీ కవితల హెూరులో
దీర్ఘకవిత నీలుగుతున్న సమయంలో
దిక్సూచి పత్రికతో
దీర్ఘకవితకు తిరిగి ప్రాణ ప్రతిష్ఠ
చేశావని చెప్పనా!
నా జీవితంలో ఒక దశలో కె.
పోచయ్య
ఒక దశలో కె. రామలక్ష్మణ్
ఒక దశలో సిహెచ్‌వి.
ప్రభాకర్‌రావు
మరొక దశలో గూడూరి సీతారాం
అన్ని దశల్లో అన్ని కాలాల్లో ప్రాణ
స్నేహితుడవై
తోడై నీడై నిలిచావు నిజాం
వెంకటేశం!
అల్లం నారాయణ, అల్లం రాజయ్య
బి.ఎస్. రాములు, డా॥
సూర్యప్రకాష్
స్ప్రెడ్డింగ్ లైట్ జ్యోతి, సుద్దాల
అశోక తేజ
ఆర్టిస్ట్ చంద్ర, కవి శివారెడ్డి
కవి వరవరరావు, గాండ్ల రవీందర్
కథలాపూర్ గంగారెడ్డి
అందరి జీవితాల్లో భాగమయ్యావని
చెప్పనా!
కరీంనగర్ బుక్ ట్రస్ట్ స్థాపించి
అల్లం రాజయ్య కథలు
భూమిక కథల సంపుటిగా
అచ్చు వేశావని చెప్పనా!
బి.ఎస్. రాములు బతుకుపోరు
ముందుకు తెచ్చామని చెప్పనా!
బొగ్గుపొరల్లో అడవిలో వెన్నెల
కథా సంకలనాలు కలిసి తెచ్చామని
చెప్పనా!
విశాలసాహితీ నిర్మాణంలో
ప్రచురణలో నువ్వున్నావని చెప్పనా!
నేను ఆరేళ్ళు అడవిబాట
పట్టినప్పుడు
ఇంటిల్లిపాదికి ఆలంబనై
నిలిచావని చెప్పనా!
నా పిల్లలకు మేనమామవై
ఆదుకున్నావని చెప్పనా!
దరకమే ఐక్యవేదిక నిర్మాణంలో
కులాతీతంగా కలిసి
పని చేశావని చెప్పనా!
తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో
అంతర్లీనంగా ఎన్ని చేశావో
ఎవరికి తెలుసు.
నాటి తెలంగాణ ఉద్యమంలో
ఎన్ని చేశావో ఎవరికి తెలుసు.
నీకు స్నేహితులు కానివారెవరు?
నీ ఇంట మాధవిచేతులమీదుగా
అన్నం తినని వారెవరు?
నీ ఇంట ఆశ్రయం
పొందనివారెవరు?
స్టడీ సర్కిల్ పేరిట ఎన్ని సదస్సులు
పెట్టామో ఎవరికి తెలుసు
పౌరహక్కుల సంఘంలో
బాలగోపాల్ ఎంత ఆసరా
అయ్యావో
ఎవరికి తెలుసు.



- బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
బీసీ కమిషన్ మాజీ చైర్మన్
సెల్: 8331966987

## సాహితి మిత్రులు నిజాం వెంకటేశం ఆకస్మిక మృతి బాధాకరం

సాహితి మిత్రులు నిజాం వెంకటేశంగారు ఆ కస్మికంగా మృతి చెందారాన్న వార్తను ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో"సాహితి సోపాతి" కరీంనగర్ మిత్రులు నిర్వహించే వాట్సాప్ గ్రూపులో చూసి దిగ్భ్రాంతికి గురయ్యాను.

గతనెల ఆగస్టు 31న వెంకటేశం గారి తల్లి నిజాం సత్తెమ్మ గారు వృద్ధాప్యంతో మృతి చెందారు.ఆ సందర్భంగా వెంకటేశం గారిని ఫోన్ ద్వారా పరామర్శించడం జరిగింది.అంతలోనే ఈ దుర్వార్త. తన తల్లిని అమితంగా ప్రేమించే వెంకటేశం గారు ఆమె మరణాన్ని జీర్ణించుకోలేక తల్లడిల్లి పోయారు.ఆమె స్మృతిలో ప్రముఖ రచయిత బి.ఎస్.రాములు గారి సంపాదకత్వంలో అమ్మ గురించి తెలిసిన సాహితీ మిత్రులతో తమ అనుబంధాలను రాయించి ఒక ప్రత్యేక సంచికను ప్రచురించి అమ్మకు ఘనమైన నివాళులర్పించారు. అయినా సంతృప్తి చెందని వెంకటేశం గారి హృదయం అమ్మ కోసం తల్లడిల్లి,తల్లడిల్లి ఆమెకోసం అకస్మాత్తుగా ఆగిపోయింది. సాహితీవేత్త,కవి,రచయిత, అనువాదకుడు నిజాం వెంకటేశం గారి అకాల మరణం ఆయన కుటుంబ సభ్యులతో పాటు సాహితీ మిత్రులందరికీ తీరనిలోటు.

నిజాం వెంకటేశం గారితో నాకు నాలుగున్నర దశాబ్దాల క్రితం కరీంనగర్ లోని భాగ్యనగర్ విజయ్ కుమార్ గారి ఇంట్లో.విద్యుల్లత విజయకుమార్ గా,జీవగడ్డ విజయ కుమార్ గా సాహిత్యోద్యమంలోను, పాత్రికేయ రంగంలోనూ ప్రసిద్ధులైన భాగనగర్ విజయకుమార్ గారితో నాకు 70 దశకం ప్రారంభం నుండే అనుబంధం ఏర్పడింది.అప్పట్లో కరీంనగర్ లోని విజయకుమార్ ఇల్లు సాహిత్యోద్యమాలకు కేంద్రంగా ఉండేది.అప్పటి ఉమ్మడి జిల్లాలోని మార్పును కోరుకునే యువ సాహితీ సృజనకారులందరు తరచుగా అక్కడ కలుస్తుండే వారు.ఈ క్రమంలోనే నిజాం వెంకటేశం గారితో పాటు అలిశెట్టి ప్రభాకర్,మంటలు సంపాదకులు,మిత్రులు సి. హెచ్.వి.ప్రభాకర్ రావు లతో నాకు సాహితి సోపాతి కుదిరింది.అప్పటికే నిజాం వెంకటేశం గారు విద్యుత్ శాఖలో ఇంజనీరుగా పనిచేస్తుండే వారు.అప్పుడు ప్రారంభమైన మా సాహితీ ప్రయాణం ఇప్పటి వరకు కొనసాగింది.అప్పుడప్పుడు సాహిత్య సమావేశాల్లోనూ,సెల్ ఫోన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫోన్ ద్వారా తరచుగా మాట్లాడుకునే వాళ్ళం. ఆయనతో ఎప్పుడు మాట్లాడినా సాహిత్య పుస్తకాల గురించి,వాటి ప్రచురణలు గురించి చర్చజరిగేది.

నిర్మోహమాటంగా వుండే వ్యక్తిత్వం,ప్రజాసాహిత్యం పట్ల నిబద్ధత వ్యక్తిగత ప్రచారాలకు దూరంగా ఉండటం ఆయనలో ప్రస్ఫుటంగా కనిపించేది.ఆ తర్వాత క్రమంలోనే విజయ్ కుమార్ గారి ఇల్లు జిల్లాలోని జర్నలిస్టులందరికి కూడలిగా మారింది.

తొలి దశ కరోనా సందర్భంగా విధించిన లాక్ డౌన్ తర్వాత నేను, నా సహచర ఆవునూరి సుజాతతో సికిందరాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ నుండి కరీంనగర్ వెళ్లే క్రమంలో నిజాం వెంకటేశం గారు కూడా అదే బస్ లో ప్రయాణించడం జరిగింది.అప్పుడు కూడా మా ఇద్దరి మధ్య రెండున్నర గంటల పాటు సాహిత్య విషయాలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగానే అలిశెట్టి సాహిత్యాన్ని ఇతర భారతీయ భాషల్లోకి తీసుకువచ్చేందు కృషిచేస్తున్నట్టుగా వెంకటేశం గారు చెప్పారు.



రాయడం కన్నా రాసే వాళ్లకు అండగా నిలవడం ఆయన ప్రత్యేకత. నిజాం వెంకటేశం గారి అకాల మరణం తీరని లోటు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని,ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

- ఆవునూరి సమ్మయ్య,
కన్వీనర్, జనసాహితి,హుజూరాబాద్.

## ఈ నవ్వుల నెలరాజు ... ఓ ముడి వజ్రపు సూదంటురాయి !

మిత్రులు నిజాం వెంకటేశం గారు నిజానికి ఓ ముడివజ్రపు సూదంటు రాయి! ఎంతో శ్రద్ధతో శ్రమ తీసుకుంటే కానీ, ముడి వజ్రంలో దాగున్న ధగధగలు బయల్పడవు!!



(2022 మే 16న బేగంపేటలోని నాగసూరి ఇంటికి వచ్చినప్పుడు నిజాం వెంకటేశం తీసిన ఫోటో)

నచ్చిన పని చేస్తూ నడవడమే, తారసపడిన వ్యక్తులను మిత్రులుగా మార్చుకుని సాగిపోవడమే... వెంకటేశం నైజం. అయన వితరణ చేసిన పుస్తకాల సంఖ్య, సాయం పొందిన మిత్రుల సముదాయం, నిర్వహించిన కార్యక్రమాల వివరాలు, తోడ్పాటు అందించిన మొత్తం పనులు... ఇలాంటి సంగతులు ఆయన కుటుంబ సభ్యులకు తెలిసే అవకాశం లేదు, అలాగే మిత్రులకు కూడా లభించే వీలు లేదు! ఎందుకంటే నవ్వుతూ పనిచేసుకుని పోవడమే తప్ప దానిని పొరపాటున కూడా సేవ అని ప్రస్తావించడం మనకు కనపడదు.

నిజాం వెంకటేశం పరిచయం అయ్యి మూడు సంవత్సరాల రెండు నెలలే!కానీ వారు చూపించ వాత్సల్యం, మన్నన అరశతాబ్దపు సాన్నిహిత్యాన్ని స్ఫుర్శింప చేస్తాయి. అసలు ఆయన రాక ఓ మాటల హెూరు, మరో నవ్వుల చప్పుడు. వచ్చీ రాగానే, కూర్చునే ముందే ...ఇది చేద్దాం, అది చేద్దాంబీ ఇలా చెయ్యాలి, అలా చెయ్యాలి అంటూ అల్లుకు పోవడం ఒకటే వారికి తెలిసింది. గాంధీజీకి సంబంధించిన నార్ల వేంకటేశ్వరరావు సంపాదకీయాల సంకలనం 'మహాస్వప్నం మహాత్మాగాంధీ' కారణంగా పెద్దలు రావెల సోమయ్య ద్వారా పరిచయం అయ్యారు నిజాం వెంకటేశం. అప్పటి నుంచీ నన్ను కలవాలని వారు ప్రయత్నించడం, మధ్యలో కరోనా ఓ రెండేళ్ళు అందరి మధ్యా తాండవించడంతో వాయిదా పడుతూ వచ్చింది.

2022 మే 16 న సి. హెచ్. ప్రభాకరరావు తో కలిసి వెంకటేశం మా ఇంటికి వచ్చారు. అప్పుడు కూడా ఆ మిత్రుడి పని మీదనే వచ్చారు. మొదటిసారి ఇంటికి రావడం అయినా రెండుమూడు గంటల పాటు ముచ్చట్లు పెట్టుకోవడం, మధ్యమధ్యలో మరెంతోమంది మిత్రులను ఫోనులో పరిచయం చెయ్యడం జరిగిపోయింది. ఆయన మాటల మధ్య తారసపడని సాహిత్యకారుడి పేరు లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన చదివిన సాహిత్యం కూడా తక్కువ కాదు. తను అనువాదం చేసిన వ్యాసం దగ్గర మీ పేరు మిస్సయ్యిందే అంటే ఏదో పొరపాటు జరిగి వుంటుంది అని తనే అపాలజిటిక్ గా సంజాయిషీ చెప్పుకునే సహృదయుడు ఆయన. ఆయన మొబైల్ లో ఓపెన్ చెయ్యని మెసేజ్ లు వందల్లో వుంటాయి. అంతమాత్రాన ఆయన వ్యక్తులకి దూరంగా వున్నట్టు అనుకోరాదు.

తండ్రి గతించాక ఐదు దశాబ్దాలకు మించిన సాంగత్యం వున్న తల్లి సత్తెమ్మ ఇటీవల కనుమూస్తే ఏడు పదుల నిజాం వెంకటేశం చిన్నపిల్లాడై మనకు కంట తడి పెట్టించాడు. సత్తెమ్మ పోయారన్న వార్త తెలిసిన మూడో రోజు మేం వెళ్ళి కలిశాం. ఆ విషాద సమయంలో కూడా తనదైన పద్ధతిలో ఫిలాసఫీని రంగరించి ఎలా సర్దుకు పోవాలో బాల్య మిత్రుడిలా మాకు ఎక్స్ ప్లెయిన్ చేశాడు. అమ్మను గుర్తు చేసుకుంటూ స్మారక సంచికను విడుదల చేసిన విందు కార్యక్రమంలో కూడా చురుగ్గానే కనబడ్డారు. తరువాత రెండు రోజులకి అమ్మకు సంబంధించిన కార్యక్రమం అయిపోయింది. మా చెల్లెలు ఇంటికి వెళ్లి రావాలి, అది అయిపోతే ఏ మిత్రుణ్ణి అయినా కలవచ్చు అంటూ ఫోనులో చెప్పి నాలుగు రోజులు కూడా కాలేదు.

శుక్రవారం ఉదయం వారితో మాట్లాడాను. చాలా విషయాలు చెప్పుకుని సమాధాన పడ్డారు. ఫేస్బుక్ లో నేను ప్రస్తావించిన 'జగము నేలిన తెలుగు' పుస్తకం వివరాలు అడిగి అది కొనుక్కుంటానని అన్నారు. ఆ కవర్ పేజి ఆయనకు పంపాను కూడా. ఆ రోజు ఫోన్ లో మూడు నాలుగు రోజుల్లో మా ఇంటికి వస్తానని చెప్పారు. అయితే సత్తెమ్మ కార్యక్రమం జరిగిన వారంలోపే సరిగ్గా ఆదివారమే ఆమెను కలుసుకోవడానికి వెంకటేశం వడివడిగా వెళ్ళిపోవడం మనకు పెద్ద దుఃఖభరితమైన సందర్భం.

ప్రచారం, ఆర్భాటం హడావుడి, జిలుగు వంటి లక్షణాలతో అలరారే సమకాలీన సమాజంలో నవ్వుతూ సాయపడ్డా, చేసిన సాయాన్ని మరొకరికి చెప్పకుండా సాగిపోవడమే కాదు, తనే మర్చిపోవడం, అంతకు మించి సదా నవ్వుతూ అందరితో కలిసిపోవడం మనమందరం మనుషులుగా వెంకటేశం నుంచి నేర్చుకోవలసిన పాఠాలు! అలాంటి నవ్వుల నెలరాజు రోగం బారిన పడకుండా, మంచం పాలు కాకుండా నిష్క్రమించడం ఆయన చేసిన ప్రజోపయోగ కార్యక్రమాలకి నిలువుటద్దంగా భావించాలి!

- డా నాగసూరి వేణుగోపాల్, హైదరాబాద్

సమ కాలీనులలోనుత్తముడుగ
కొనియాడ బడుచు తన
తనమునులో
కమునకు జూపించిన కవి
మము వీడె నటంచు చెప్ప
మాట తడ బడెన్

- బొద్దుల లక్ష్మయ్య.

చూపుకు గట్టిగున్నా గుండె ఇంత బోలా నిజాం వెంకటేశం సారూ
అమ్మ పోయిన మనాదిలో సెలవంటూ మాయమైయ్యారా మీరూ
అలిశెట్టి కయితల్ని గలగలా నోటి నిండా మళ్ళీ ఎప్పుడు చెప్పేరూ
మీ పలకరింత ఆత్మీయ స్పర్శ సాన్నిహిత్యం యాది మరవరెవ్వరూ



- నాగభూషణం దాసరి, జగిత్యాల.

## శోకతప్త హృదయ సంతాప సందేశం

సాహిత్య ప్రమోటర్ మరియు రచయిత శ్రీ నిజాం వెంకటేశం గారి ఆకస్మిక మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. అతని మరణంతో, నేను 1980 నుండి పెద్ద స్నేహితుడిని కోల్పోయాను. నేను అతని జ్ఞాపకాన్ని గౌరవిస్తాను. అతను కేవలం 20 రోజుల క్రితం ఉన్న తన తల్లితో అతని అనుబంధం, అతని కుటుంబం మరియు మానవ సంబంధాల బంధం నమూనాలు మరియు మరచిపోవడం కష్టం. అతని మరణం జగిత్యాలలో, గతంలో కరీంనగర్ పాత జిల్లా, తెలంగాణా మరియు తెలుగు మాట్లాడే ప్రాంతాలలో శూన్యం.ఆయన సతీమణి శ్రీమతి మాధవమ్మకు, ఆయన కుమారుడు ప్రశాంత్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు, భారీ సంఖ్యలో సహచరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. శ్రీ నిజాం వెంకటేశం గారి ఆత్మకు శాంతి కలగాలని నా ప్రార్థనలు.



- రాపోలు ఆనంద భాస్కర్
మాజీ రాజ్యసభ సభ్యులు, బిజేపి జాతీయ నాయకులు.

◆◆◆

## నమో వెంకటేశం!

సెప్టెంబర్ 18 ఆదివారం, సాహితీ బంధువు నిజాం వెంకటేశం గారి ఆకస్మిక మరణం నాకు షాకింగ్ న్యూస్ లాంటిది. ఎందుకంటే వారి మాతృమూర్తి సత్తెమ్మ గారి స్మృత్యంజలి సంచిక గురించి వారికీ మాకు సన్నిహితుడైన కథలాపూర్ గంగారెడ్డి గారి ద్వారా తెలిసిన వెంటనే నేను వారిని "ముఖ పుస్తకం" ద్వారా కోరడం వెంటనే స్పందించి 'రేపే పంపుతాను 'అని జవాబు ఇవ్వడం జరిగింది.

తొంబై రెండేళ్ల వయసులో మరణించిన తల్లి గురించి డెబ్బయ్యారేళ్ల కొడుకు ఆమె దశదిన కర్మ రోజే 'స్మారక సంచిక' అదీ ఎంతో మంది కుటుంబ మిత్రుల అభిప్రాయాలు సేకరించి ప్రచురించి విడుదల చేయడం మామూలు విషయం కాదు.

అది వారికి కన్న తల్లి మీదున్న అపారమైన ప్రేమను గౌరవాన్ని తెలుపుతుంది. ఆ తల్లీ కొడుకుల అనుబంధం ఎంత గొప్పదంటే తల్లి మరణించిన నెలలోనే కొడుకు తుది శ్వాస విడవడం.

నిజాం వెంకటేశం గారు నా కన్నా ఎక్కువ మా అన్న కీ. శే. వేముల పెరుమాళ్ళు గారికి సన్నిహితులు. 'తెలంగాణ జాతీయాలు 'పుస్తక రచనకు వారిని ప్రోత్సహించిన వారు వెంకటేశం గారు. నేను 2017 లో రచించిన,బి ఎస్ రాములు గారి సాహిత్య స్వర్ణోత్సవ నవలల పోటీలో ఉత్తమ ఉత్తమ నవలగా ఎంపికైన 'వరకవి భూమగౌడ్' పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్ బుక్ ఎగ్జిభిషన్ లో జరిగి నప్పుడు వచ్చి నన్ను ప్రోత్సహించిన వారు వెంకటేశం గారు. పూర్వ కరీంనగర్ జిల్లాకు సంబందించిన కవులూ రచయితలు వారికి తెలువని వారు లేరంటే అతిశయోక్తి కాదు. వారికిదే నా నివాళి.

-వేముల ప్రభాకర్ విశ్రాంత సంయుక్త రిజిస్ట్రార్, (డల్లాస్ నుంచి)

◆◆◆

## వలస కార్మికుల ఆత్మబంధువు

రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, గ్రేట్ మోటివేటర్ నిజాం వెంకటేశం సర్ ఆకస్మిక మృతి గల్ఫ్ వలస కార్మిక లోకానికి తీరని లోటు. నేను జగిత్యాలలో 1984-85లో బి.ఏ. ఫస్టియర్ చదివేటప్పుడు ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘం కాలేజీ జనరల్ సెక్రటరీగా పనిచేసేవాణ్ణి. అప్పుడు వెంకటేశం సర్ జగిత్యాల ప్రాంతంలో కరెంట్ ఏఈ గా పనిచేసేవారు. నేను జగిత్యాలలో 1985 లో జీవగడ్డ దినపత్రికకు, 1986 లో ఉదయం దినపత్రిక కు విలేకరిగా పని చేసినప్పటి నుంచి వెంకటేశం సర్ నాకు పరిచయం. అప్పటి నుంచి ఇప్పటిదాకా 37 సంవత్సరాలుగా అత్యంత కష్టకాలంలో కూడా మా స్నేహం కొనసాగింది.



గల్ఫ్ వలస కార్మికుల కోసం పనిచేసే మా ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరంకు నిజాం వెంకటేశం సర్ నాతో పాటు సహ వ్యవస్థాపకులు. "ప్రి డిపార్చర్ ఇన్ఫర్మేషన్ మ్యానువల్ ఫర్ ఇంటెండింగ్ ఎమిగ్రంట్స్ టు ఓమాన్" అనే ఒక పరిశోధనా పత్రాన్ని "ఓమాన్ దేశానికి ప్రవాసిగా వెళ్లాలనుకునే వారు బయలుదేరే ముందు తెలుసుకోవలసిన సమాచార కరదీపిక" అనే పేరుతో తెలుగు లోకి అనువాదం చేశారు. పదేళ్ల క్రితం 2012 లో చేసిన ఈ అనువాదం తదనంతరం పిడిఓటి - 'ప్రి డిపార్చర్ ఓరియెంటేషన్ అండ్ ట్రేనింగ్' (ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ) పేరుతో అన్ని గల్ఫ్ దేశాలకు వర్తించే విధంగా అభివృద్ధి చేయడం జరిగింది. అంతర్జాతీయ సంస్థల నుండి మాకు వచ్చే పలు సమాచార పత్రాలను అనువాదం చేసి పెట్టారు.

- మంద భీంరెడ్డి

# బాల అదాలత్ బెంచ్ ఏర్పాటు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి ఎంపీడీవో ఆఫీసులో బాలల



హక్కుల పరిరక్షణకై విద్య వైద్యం ఆరోగ్యం బాలలపై జరిగే హింస దోపిడీ వారి హక్కులను భంగం కలిగించే ఎలాంటి సమస్యనైనా పరిష్కారం కోసం ఫిర్యాదులు స్వీకరణకు కలెక్టర్ ఆఫీస్ లో21/9/22 రోజున ఆఫీసులో బెంచ్ ఏర్పాటు చేయడం జరిగినది. బాలల హక్కులు మరియు బాలల న్యాయ రక్షణ సంరక్షణ చట్టం 2015 ప్రకారం బాలల సమస్యలు పరిష్కరించడానికి బాల అదాలత్ బెంచ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కదారి రాజు, పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ఐ జక్కుల పరమేష్, ఎంపిడిఓ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మారిన రోడ్లు పట్టించుకోని అధికారులు

**సైదాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజమంటలు):** సైదాపూర్ మండలం అమ్మనగుర్తి, బొమ్మకల్, రాయికల్ వెళ్లే రహదారి జియో లైన్ కాంట్రాక్టర్ల చేతిలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. దీనివల్ల హరితహారం మొక్కలకి రక్షణ లేకుండా పోయింది. మిషన్ భగీరథ పనులకు ఆటంకం కలుగుతుంది. రైతులు ట్రాక్టర్ కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపై ప్రయాణిస్తూ రోడ్లను అధ్వానంగా మారుస్తున్నారు. ట్రాక్టర్ యజమానులు వాళ్ళ యొక్క సొంత లాభం కోసం రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. దీనివల్ల రోడ్లన్నీ గుంతలుగా మారి గుంతలలో వర్షపు నీరు చేరడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకి గురికావడం జరిగింది. ఇలాంటి బాధ్యత రహితంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు, గుత్తేదారులు, ట్రాక్టర్ యజమానులు పై ప్రభుత్వ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# పలు అభివృద్ధి పనులకై ఎంపీడీవోకు వినతి పత్రం

**కోహెడ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** కోహెడ మండల కేంద్రంలో బస్ స్టాండ్, వెల్దండిపల్లికి తారు లేదా సిసిరోడ్డు, ధర్మసాగర్ పల్లికి శాశ్వత గ్రామపంచాయతీ బిల్డింగ్, వెంకటేశ్వరపల్లి షేర్ ఆలీనగర్ లో రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రం



ఏర్పాటు, మూడు గ్రామాల్లోని యువతకు గ్రామానికి 2.ఎకరాల క్రీడా స్థలాలు, అలాగే దరఖాస్తులు చేసుకొన్న పింఛన్ దారులలో కొత్త మంజూరు లిస్టులో రానివారికి అందరికి పింఛన్ మంజూరు ఇప్పించాలని కోరుతూ ఎంపిటిసి పరిధిలోని గ్రామాలతో పాటుగా మండలవ్యాప్తంగా ప్రభుత్వం ద్వారా పరిష్కరించేలా చొరవ చూపాలని ఎంపిడిఓ కి వినతిపత్రం అందజేసిన కోహెడ ఎంపిటిసి బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం స్వరూపవేంకటేశ సోమవారం కోహెడ ఎంపిడిఓ కార్యాలయంలో కోహెడ ఎంపిటిసి పరిధి గ్రామాల సమస్యలపై ఎంపిడిఓ గారికి వినతిపత్రం అందజేసేందుకు వెళ్లిన సమయంలో ఎంపిడిఓ అందుబాటులో లేకపోవడంతో సూపరెండేంట్ రాఘవేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన ఎంపిటిసి బిజెపి మండల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో కోహెడ ఎంపిటిసి పరిధిలోని పార్టీ శ్రేణులు బండ జగన్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, కంది సత్యనారాయణ రెడ్డి, మాదాసు శ్రీనివాస్, నరాల శ్రీకాంత్, గోగికారి సతీష్, ముంజ విద్యాసాగర్ గౌడ్, ఉత్తునూరు శ్రీకాంత్, రస్కాల రాములు, పొన్నాల సురేష్, తదితరులు ఉన్నారు.

# 'ప్రజా గోస- బిజెపి భరోసా' బైక్ ర్యాలీ

**కోరుట్ల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా, కోరుట్ల



నియోజకవర్గంలోని కోరుట్ల మండలంలో 'ప్రజా గోస- బిజెపి భరోసా' బైక్ ర్యాలీ లో పాల్గొన్న కోరుట్ల మండల బీజేపీ అధ్యక్షులు పంచరి విజయ. బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, రాష్ట్ర నాయకురాలు పూదరి అరుణ, జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు జేఎన్ వెంకట్, జేన్ .సునీత.పూదరి నిషాంత్, సురభి నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, యూసుఫ్ నగర్ సర్పంచ్ తుకారాం గౌడ్, కోరుట్ల మున్సిపాల్ కౌన్సిలర్ మడవేణి నరేష్, కోరుట్ల అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్, కార్యవర్గ సభ్యులు సూదవేని మహేష్, ఆయా మండలాల అధ్యక్షులు, జిల్లా, మండల పదాధికారులు తదితరులు బీజేపీ, బిజేవైఎం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 'జాతీయ సమైక్యత వజ్రోత్సవం విజయవంతం'

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అభినందించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి కార్యక్రమంలో ఈనెల 16, 17, 18 తేదీలలో మూడు రోజుల పాటుగా నిరంతరంగా నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల విజయవంతంకు సమన్వయంతో కృషి చేసిన ప్రతి అధికారిని పేరుపేరునా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని కోరారు.



# పోలీసులంటే ఉగ్రవాదులు వనకాలి

**ఈ దిశగా పోలీసుల పనితీరు ఉండాలి**

**బిజెపి నియోజకవర్గ ఇంచార్జి రవీందర్ రెడ్డి**

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** నిషేధిత సిమి అనుబంధ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఉగ్ర మూకల మూలాలు గత 20 ఏండ్లుగా జగిత్యాల లో ఉన్నాయని వీటి శాశ్వత నిర్మూలన దిశగా జగిత్యాల పోలీసుల పనితీరు లేదని ఆ దిశగా ఉండాలని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ ముదుగంటి రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడారు. జగిత్యాల్లోని ఒక ప్రాంతానికి తెరాస, కాంగ్రెస్ మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేలు పోవచ్చున్నారు. కానీ బిజెపి, ధార్మిక సంస్థల ఆప్రాంతాలకు పోవడానికి అనుమతులు లేవన్నారు. పీఎఫ్ఐ ఉగ్ర మూకల మూలాలు గత 20 ఏండ్ల క్రిందనే లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ చీఫ్ అజాంఘోరి ఎన్కౌంటర్ తోనే ఉగ్ర మూలాలు వెలుగు చూశాయన్నారు. ఆనాటి నుంచి జగిత్యాల జిల్లా పోలీసులు ఉగ్ర మూకల అడుగుజాడలను పసిగట్టడంలో విఫలమయ్యారన్నారు. ఈ దరిమిలా ప్రస్తుత జాతీయ దర్యాప్తు సంస్థల దాడులకు కారణమైందన్నారు. ఆనాడే ఉగ్రమూలాలను నిర్మూలించేందుకు పోలీసులు కృషి చేసి ఉంటే ఇప్పటి పరిస్థితులు రాకుండా ఉండేవి అన్నారు. కేవలం పోలీసులు ధార్మిక సంస్థలను, బీజేపీ శ్రేణులను, ప్రజలను ఇబ్బంది పెట్టడమే తప్ప ఉగ్ర మూలాల నిర్మూలనకు కృషి లేదన్నారు. మనమధ్యనే ఉగ్ర వాదుల శిక్షణ పొందిన వారు సాధారణ పౌరుల్లా తిరుగుతున్న విషయం అజాం ఘోరి ఎన్ కౌంటర్ తో వెలుగులోకి వచ్చిందని అన్నారు. పి.ఎఫ్.ఐ లక్ష్యం కేవలం మతవిద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను భయభ్రాంతులకు లోనుచేయడమేనని అన్నారు. నాయకులు తమ స్వార్థము కోసం 370 ఆర్టికల్ ను తిరిగి అమలు చేస్తామని చెప్పడం అందులో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడడం దేశంపై ఆయనకు ఉన్న ప్రేమ ఎంతో తెలుస్తోందని అన్నారు. వాస్తవానికి ఎన్నో పదవులను అనుభవించిన ఎమ్మెల్సీ జీవన్ రేడ్డికి కేవలం ముస్లిముల ఓట్ల కోసమే పనిచేస్తున్నాడని దేశ ప్రజల, ఈ ప్రాంత ప్రజల బద్రత, రక్షణ పై




పట్టింపులేదన్నారు. ఇప్పటికైనా తెరాస, కాంగ్రెస్ పార్టీల నాయకులు ప్రజల భద్రతను పరిగణలోకి తీసుకోవాలని బిజెపి పార్టీలా దేశ ప్రజల కోసం పాటుపడాలని కోరారు. జగిత్యాల పట్టణంలో సున్నితమైన ప్రాంతాళ్ళంటూ లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండేలా పోలీసులు సమన్వయ ప్రాంతాలను తయారుచేయాలని ఉద్యమాల గడ్డ జగిత్యాల ను ఉగ్ర మూకల అడ్డాగా మార్చారాదని రవీందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ఏసీఎస్ రాజు, జైనపురం రమేష్, తిరుపతి, ప్రమోద్, దుబ్బరాజం, సతీష్, సంతోష్, ప్రభులింగం, పొలాస సత్తి, బడే శంకర్, విష్ణు, నారాయణ రెడ్డి, కుక్కల రాజు, కిషోర్ సింగ్, గంగారాం, లక్ష్మారెడ్డి, మల్లేష్, భిక్షపతి, సాయి, అనీల్, శ్రవణ్ తోపాటు పలువురు ఉన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికే 'దళిత బంధు పథకం'

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల బాలపల్లి గ్రామానికి చెందిన మెడపట్ల శశి కుమార్ కి దళిత బంధు పథకం ద్వారా మంజూరైన మారుతి ఎర్టిగా వాహనాన్ని లబ్ధిదారునికి ఈరోజు అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దళితుల జీవితాల్లో వెలుగులు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. దళితులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంకు లోన్ లింకేజీ లేకుండా 10 లక్షల రూపాయలను నేరుగా దళితుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. దళితులు దళిత బందును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. దళిత బంధుతో క్లీనర్ గా, డ్రైవర్ గా ఉన్న అతను నేడు వాహనానికి యజమాని అయ్యాడు అని అన్నారు.దళితుల కన్న కలలు నిజమవుతాయని



తెలిపారు.దళిత యువకులు వృత్తివిద్య లో నైపుణ్యం సాధించి మంచి మార్గాన్ని ఎన్నుకోవాలని,ఒకేమూస పద్ధతిలో అందరూ ఒకటే యూనిట్ ఎన్నుకోకుండా వారి వృత్తులలో విజయాలు సాధించినప్పుడు మాత్రమే దళిత బంధు పథకం విజయం సాధిస్తుందని రాబోయే రోజుల్లో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. ప్రతి పక్ష నాయకుల అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని అభివృద్ధి సంక్షేమం కళ్ళ ముందే ఉన్నాయని అన్నారు.

# ప్రజా సమస్యలను తప్పని సరిగా పరిష్కరించాలి

**కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ప్రజా సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. పాలకుర్తి మండలం విసునూరు గ్రామానికి చెందిన వీరంటి శోభ మల్లేష్ తన దరఖాస్తునిస్తూ కూలి పనులపై జీవిస్తున్న తమకు కూతురు 20 సంవత్సరముల వీరంటి సింధు మానసిక దివ్యాంగురాలని గతంలో పింఛన్ మంజూరయ్యి 1500 ప్రతినెల వచ్చేవని ఆధార్ నెంబర్ లేదని నిలుపుదల చేశారని దివ్యాంగురాలు కావడం చేత ఆధార్ నెంబరు సాధ్యం కావడం లేదని అధికారులు చర్యలు తీసుకుని దివ్యాంగురాలు పింఛన్ మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన దినసరి కూలీ పనులు చేస్తున్న పొన్నే లక్ష్మీ నరసయ్య తమ దరఖాస్తునిస్తూ తన భార్య రాజమ్మ కు కళ్ళు కనిపించని దివ్యాంగురాలని, పింఛన్ మంజూరు చేయాలని కోరారు. బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన అన్నే బోయిన శిరీష తన భర్త మరణించారని తనకు ఇద్దరు



ఆడపిల్లలని వితంతు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించడం జరుగుతుందని అర్హులైన వారికి తప్పనిసరిగా న్యాయం చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ లు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిష్న్ల పంపిణీ

**రుద్రంగి/ కథలాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** మహిళ సాధికారతే ప్రతిమ ఫౌండేషన్ లక్ష్యంగా పని చేస్తుందని ప్రముఖ రేడియాలజీ చెన్నమనేని వికాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణలో 55 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు స్వంతంగా ఉపాధి పొందాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సాధికారికతకై ఆర్థికంగా, మానసికంగా తమ కాళ్ళపై తాను నిలబడి ఆత్మ ధైర్యం తో ఇంకొకరికి స్ఫూర్తి దాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఒంటరిగా ఉంటున్న మహిళలకు పేద, మధ్యతరగతి మహిళలకు ఇవ్వడం జరిగింది అన్నారు. అది కాకుండా మహిళలు స్వశక్తితో పైకి రావాలి అనుకునేవారికి ప్రతిమ ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు,



మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజల వద్దకే డాక్టర్లు, దవాఖాన అనే ముఖ్య ఉద్దేశంతో ప్రతిమ మీ ముంగిట్లో అనే నినాదంతో ప్రతిమ ఆరోగ్య రథం తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతిమ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభలత మనోహర్, నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్ణచంద్రాచార్యులకు సేవ విభూషన్ పురస్కారం

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** శ్రీ శాంతి క్రిష్ణ సేవాసమితి వారి అంతర్జాతీయ సహస్ర మహోత్సవ పురస్కారాల్లో భాగంగా బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్రాచార్యులు ని సేవా విభూషణ్ బిరుదుతో సత్కరించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలాస లో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న తాను ఇట్టి ప్రతిష్టాత్మక బిరుదు పొందడం తమకెంతో సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నరేందర్, మరియు ఉపాధ్యాయులు జి. నిర్మలాదేవి, కె.శ్రీధర్,ఎ.పద్మ, యం.డి. సలామొద్దీన్, బి. శేఖర్, జి. జనార్ధనాచారి, ఆర్. లలిత అభినందనలు తెలిపారు.



# గర్భిణులకు పోషకాహారం అందించాలి

**ఎంపీపీ చిలుక రవీందర్**

**చొప్పదండి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు,



గర్భిణులు బాలింతలకు పోషకాహారం అదించాలని చొప్పదండి ఎంపీపీ చిలుక రవీందర్ సూచించారు. మంగళపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిలుక రవీందర్ మాట్లాడుతూ%ా%. ప్రభుత్వం ప్రతిష్టాత్మక%శీ%గా తీసుకున్న పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నెహ్రు యువ కేంద్ర మరియు ఐసీడ్స్ ప్రాజెక్ట్ గంగాధర ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషకాహారం తీసుకోవడంతో కలిగే ప్రయోజనంపై బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, ఎంపీటీసీ వెల్మ విజయలక్ష్మి, సూపర్వైజర్ రమాదేవి, నెహ్రు యువ కేంద్ర వాలంటరీ తాడూరి శివకృష్ణ, సుజాత, సరోజ, ఆశ, వార్డ్ సభ్యులు లక్మన్, నరేష్, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం



స్వచ్ఛంద సంస్థలు ముందు వచ్చి ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని జనగామ మార్కెట్ కమిటి చైర్మెన్ బాల్దె విజయ సిద్దిలింగం, సర్పంచ్ అంబాల అంజనేయులు, ఎం.పి.టి.సి. మూల రవి, అన్నారు. జనగామ జిల్లా పెంబర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద హ్యాండ్ ఆఫ్ హెూప్, బక్క ఏలీయా అధ్వర్యంలో సోమవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉరుకుల పరుగుల జీవనయానం ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్, సంజీవ్ కుమార్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ దామెర రవి కుమార్, పాస్టర్ పీటర్ భాస్కర్, పాస్టర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో కలెక్టర్ శివలింగయ్య కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్, కార్యదర్శి సుదర్సనం, నాయకులు సొప్పరి సోమయ్య, దోర్నాల కుమార్, చల్లోజి మల్లేశం, జూకంటి తిరుపతి.



రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో బక్క ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున వ్యవస్థాపకులు శాగ దేవరాజ్ కర్ర సహాయం చేశారు. ఫౌండేషన్ తరుపున 78వ అంత్యక్రియలకు సహాయం.

# టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందన

**శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్ శ్రావణి**

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర పవర్లుమ్, టెక్స్ టైల్



కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరి ప్రవీణ్ సోమవారం హైదరాబాద్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొని గూడూరి ప్రవీణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ, చింత ప్రభాకర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, సిరిసిల్ల జడ్పీ, మున్సిపల్ చైర్పర్సన్స్ అరుణ, జిందం కళావతిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల (యూనిఫాంల) పంపిణీ

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, ఎంపీటీసీ



పొనకంటి చిన్న వెంకట్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అందించే ఉచిత యూనిఫాంలు విద్యార్థుల్లో ఆర్థిక, సామాజిక పరమైన భేదాలు లేకుండా అందరూ సమానమనే భావన కలిగిస్తాయని, వీటిని చక్కగా వినియోగించుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసీ మెంబర్ మీర గంగాధర్,నాయకులు తుక్కారం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్‌గా కస్తూరి సత్యం

**గొల్లపల్లి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ ధర్మపురి



నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కస్తూరి సత్య%శీ% ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఇట్టి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని రానున్న రోజుల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కస్తూరి సత్యమ్ మాట్లాడుతూ.... తాను గత 30 సంవత్సరాల నుండి పార్టీలో పనిచేస్తున్నానని మండల స్థాయిలో అన్ని పదవులు చేపట్టే అవకాశం పార్టీ కల్పించిందని అన్నారు. అంతేకాకుండా బీజేపీకి దేశవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్న సమయంలో తనకు నియోజకవర్గ స్థాయి పదవి ఇవ్వడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు జి. వివేక్ వెంకటస్వామికి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావుకి నియోజకవర్గ పరిధిలోని జిల్లా పదాధికారులకు అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులకు, కార్యకర్తలకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తిమ్మాపూర్‌లో ప్రధాన సమస్య "లంపి స్కిన్ డిసీజ్" కు టీకాలు

**ధర్మపురి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ గ్రామంలో ఉదయం



7.30 నుండి పశువులకు లంపి చర్మ వ్యాధి సోకకుండా టీకాలు పశుసంవర్ధక శాఖ సిబ్బంది టీకాలు వేశారు. ఈ మధ్య దేశ పశుసంపద ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య" లంపి స్కిన్ డిసీజ్" అని, దీనికి నివారంగా, టీకాలు వేస్తున్నామని, దీని వలన పశువుల లో క్రాస్ ఇమ్యూనిటీ ఏర్పడి వ్యాధి నిరోధక శక్తి వచ్చే అవకాశం ఉందని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యాధి లక్షణాలు లేని ఆరోగ్యముగా ఉన్న 4 నెలల వయస్సు దాటిన ప్రతీ గోజాతి పశువుకి టీకా వేసుకోవాలని డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి రైతులను అప్రమత్తం చేశారు. తిమ్మాపూర్ లో 192 పశువులకు టీకాలు వేశారు, గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, వెటర్నరీ సిబ్బంది రూప, ప్రశాంత్, రూపారాణి పాల్గొన్నారు.

## బొల్లి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**దుబాయ్, సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా దుబాయ్ అద్నాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ



యం.డి. బొల్లి కుమార్ ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు బార్ దుబాయ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దుబాయ్ గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షుడు కాటుకం రవి విచ్చేసి కేక్ కాట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొల్లి కుమార్ మాట్లాడుతూ.... పదవి ఉన్న లేకున్నా ప్రజల కష్ట సుఖల్లో పలుపంచుకుంటు వారి సమస్యలు తీర్చే గొప్ప నాయకుడు ఆది శ్రీనివాస్ అని అన్నారు. అది శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయన పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరేపు మల్లేష్, ఆకుల గగన్, రాజు, మధు, మల్లేష్, అద్నాన్ కార్ వాష్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ కవి 'నిజాం వెంకటేశం' ఆకస్మిక మృతి

- తల్లి చనిపోయిన కొద్ది రోజులకే విషాదం
- కార్డియక్ అరెస్ట్ తో సడెన్ డెత్



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ప్రముఖ కవి, అనువాదకులు, సాహితీ వేత్త నిజాం వెంకటేశం (74) ఆదివారం సాయంత్రం గుండెపోటు (కార్డియక్ అరెస్ట్) తో ఆకస్మికంగా మృతిచెందారు. సిరిసిల్ల కు చెందిన వెంకటేశం విద్యుత్ శాఖలో ఎడీఈ గా ఉద్యోగ విరమణ చేశారు. సాయంత్రం గుండెనొప్పి రాగా ముందుగా గ్యాస్ట్రిక్ ప్రాబ్లం అనుకున్నప్పటికీ, తర్వాత సికింద్రాబాద్ లోని అపోలో ఆసుపత్రికి తీసుకుపోగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కార్డియక్ అరెస్ట్ కావడంతో క్షణాల్లో ప్రాణాలు పోయినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు.గత 5 దశాబ్దాలుగా తెలంగాణ సాహిత్యాభివృద్ధికి కృషిచేశారు. జగిత్యాలలో పనిచేసే కాలంలో దిక్సూచి అనే కవితాపత్రికను ప్రారంభించి, ఎంతోమంది కొత్త, పాట కవులకు వేదికగా నిలిచారు. తెలుగు, ఇంగ్లీష్ భాషలలో అనేక కవితా సంకలనాలను, పుస్తకాలను అనువాదించారు. అల్లం రాజయ్య కథల సంకలనం భూమి నవలను వెంకటేశం ప్రచురితం చేశారు. 80వ దశకంలో తెలంగాణ కవిత్వానికి చిరునామా గా నిలిచిన వెంకటేశం అలిశెట్టి ప్రభాకర్, సుద్దాల అశోక్ తేజ లాంటి ఎంతో మంది యువ కవులకు స్ఫూర్తిదాత గా నిలబడ్డాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవారికి చాలా మందికి వెంకటేశం ఆర్థిక సాయం చేసి ఆదుకున్న సందర్భాలున్నాయి. గత నెల 31న వెంకటేశం మాతృమూర్తి సత్తమ్మ చనిపోగా, కేవలం కొద్ది రోజుల వ్యవధిలో కుమారుడు వెంకటేశం గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఆయన స్నేహితులు, బంధువులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పద్మారావునగర్ లోని బెల్వేడేర్%--%2 లో నివాసం ఉంటున్న వెంకటేశం అంత్యక్రియలు ఆయన కూతురు విశాల అమెరికా నుంచి వచ్చిన తర్వాత నిర్వహించనున్నారు. తండ్రి వెంకటేశం మృతి చెందిన విషయం తెలియగానే హుటాహుటిన అమెరికా నుంచి బయలు దేరిన కూతురు, అల్లుడు సోమవారం అర్ధరాత్రి హైదరాబాద్ కు చేరుకోకున్నారు. పార్థివ దేహాన్ని సికింద్రాబాద్ అపోలో ఆసుపత్రిలోనే భద్రపరిచారు.

**నేడు అంత్యక్రియలు ముషీరాబాద్ స్మశానవాటికలో.....**

నిజాం వెంకటేశం భౌతిక కాయాన్ని మంగళవారం ఉదయం ఆసుపత్రి నుంచి ఆయన నివాసం బెల్వడేర్ గార్డెన్ ఫేజ్ %--%2 కు ఆయన ఆత్మీయులు, బంధువుల సందర్శనార్థం తీసుకురానున్నారు. ఉదయం 11 గంటలకు నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని, ముషీరాబాద్ హిందూ



స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. షాక్ తిన్న బంధువులు, స్నేహితులు..నిజాం వెంకటేశం ఆకస్మిక మరణం వార్త తెలియగానే బంధువులు, ఆయన అభిమానులు, స్నేహితులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. గత 15 రోజుల క్రితం ఆయన మాతృమూర్తి సత్తమ్మ చనిపోయిన సందర్భంలో ఇంటికి వచ్చి వెంకటేశం ను ఓదార్చిన ఆయన స్నేహితులు తల్లి ద్వాదశ దినకర్మ జరిగిన వారం రోజులకే మరో విషాదం జరగడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పత్రికల్లో వెంకటేశం చనిపోయినట్లుగా వచ్చిన వార్తలను చదివిన చాలామంది, వెంటనే వెంకటేశం ఫ్యామిలీ మెంబర్స్కు ఫోన్ చేసి అసలిది నిజమేనా..? అంటూ అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. సోమవారం ఉదయం ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీ.ఎస్. రాములు, ప్రజామంటలు ఎడిటర్ సీహెచ్.వీ. ప్రభాకర్ రావు, వీ3 న్యూస్ ఛానల్ అధినేత కాచం సత్యనారాయణ, సిరిసిల్ల కు చెందిన విద్యావేత్త ముత్యంరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కరీం, భరత్ రెడ్డి, కరెంట్ గంగారెడ్డి, స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.వై.సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, తదితరులు వెంకటేశం నివాసానికి వెళ్ళి, కుటుంబసభ్యులను ఓదార్చారు. తల్లి చనిపోయిన షాక్ నుంచి తేరుకోని, వెంకటేశం నిద్రలేని రాత్రులు గడిపినట్లు, తల్లి యాదిలో బాగా ఆలోచిస్తూ, మదన పడేవాడని ఆయన సన్నిహితులు తెలిపారు.

## జగిత్యాల ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌లో చిట్టి బతుకమ్మ ఉత్సవ వేడుకలు

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ప్రకృతి పులకరించే మరియు ఆరాధించే పండుగ బతుకమ్మ పండుగ. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి. స్థానిక జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో వైభవోపేతంగా పండుగ వాతావరణం మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి ఆల్ఫోర్స్ స్కూల్ చిట్టి బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయాలను క్రమం తప్పకుండా పాటించాలని చెప్పారు, బొడ్డమ్మ ఆరంభం నాటి నుండి మహాఅష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్లు వివిధ రకాల జానపద గేయాలు మరియు ప్రకృతి పులకించే పాటలతో చూడ చక్కనీ వేడుకలను జరుపుకుంటారని వారు చెప్పారు. ఊరు, వాడ తేడా లేకుండా రెట్టింపు ఉత్సాహంతో పండుగను వైభవోపేతంగా నిర్వహించుతున్నారని సమాజంలో ఐక్యత ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ పకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతున్నారని చెప్పారు. బతుకమ్మలకు అత్యంత ప్రీతికరమైన గౌరీమాతను గుమ్మడి పూలతో తయారుచేసి ఆ అమ్మవారి కృపకు వారి పరివారానికి నిలుపుకుంటారని తెలియజేస్తూ బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ అనురాగం చాలా వెల్లి విరుస్తుందని వారు చెప్పారు ఎనిమిది రోజులలో బతుకమ్మను వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి అమ్మవారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని తెలిపారు,, ప్రత్యేకంగా అమ్మవారి శరనవరాత్రిఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో కఠినంగా ఉపవాసాలను పాటించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారని మరియు అమ్మవారిని 10 రోజులలో 10 అవతారాలతో సుందరంగా అలంకరించి అమ్మవారిని సపరివారంగా సుందరంగా ప్రతిష్టాపనకు మరియు ఆశీర్వచనానికి అట్టహాసంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పాఠశాలలో బతుకమ్మ విశిష్టతను తెలియజేయడానికి మరియు ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికి నేడు వేడుకగా బతుకమ్మ ఉత్సవాన్ని ముందస్తు నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మా ఊరి బతుకమ్మ బంగారు బతుకమ్మ చిట్టి బతుకమ్మ వచ్చావమ్మ బతుకు చూడమ్మా, జాతర పోదాం, దసరా జాతర పోదాం అనే నృత్యం చాలా ఆకర్షించారు. ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంబర%శీ% అంటే శమీ పూజ, వాహన పూజ, ఆయుధ పూజ మరియు రావణాసురుని సంహారం, కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు, సుమారు పదిమంది విద్యార్థులు సంప్రదాయ దృష్టిలో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు అదేవిధంగా సుమారు 300 కు పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాలలో తయారుచేసి వారి అనందాన్ని కోలాటం ద్వారా ప్రదర్శించారు.

## పోషణ మాసం సంబరాలు

### రక్తహీనత పై గర్భవతులకు కిశోర బాలికలకు అవగాహన

**గొల్లపల్లి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని వెనువుమట్ల లో స్త్రీ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసం సంబరాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యం దగ్గర నుండి పది నుంచి 12 కిలోల బరువు పెరగవలెనని హిమోగ్లోబిన్ శాతం 12 హిమోగ్లోవిన్ శాతం ఎక్కువగా రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పప్పు దినుసులు గింజ ధాన్యములు పాలు గుడ్లు బీట్రూట్ బెల్లంతో చేయబడిన పల్లీలు నువ్వులు తీసుకోనవలెనని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రు పాలు పట్టించవలెనని ఫస్ట్ వచ్చే పాలు లేత పసుపు రంగులో జిగటగా ఉంటాయని ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకా లాగా పనిచేస్తుందని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇవ్వవలెనని తల్లిపాలలో నీటి శాతం ఎక్కువగా ఉంటుందని వేరే ఆహార పదార్థాలు పానీయాలు ఇవ్వరాదని తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా మరల వెంటనే గర్భం దాల్చకుండా తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని తల్లులకు అవగాహన కలిగించనైనది ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా తల్లులకు చూపించి అవగాహన కలిగించనైనది ఆరుగురు గర్భవతులకు శ్రీమంత కార్యక్రమానికి సర్పంచ్ చీరలు బ్లౌజ్ పీసులు పండ్లు స్వీట్స్ పసుపు కుంకుమ పూలు అందించడం ఒక పాపకు అన్న ప్రసన్న కార్యక్రమం ఎంపీపీ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం



గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటి లోపల న్యూట్రి గార్డెన్ పెంచవలెనని వాటి వలన కలిగే లాభాలు గూర్చి తల్లులకు వివరించనైనది పరిసరాల పరిశుభ్రత డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ విషజ్వరాలను గూర్చి, తడి చెత్త పొడి చెత్త పైన తల్లులకు అవగాహన కలిగించడం ఎంపీపీ నక్క శంకరయ్య, సర్పంచ్ గుడ్ల లక్ష్మి, రాజేశం, ఉప సర్పంచ్ నేరెళ్ల చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్స్ సునీత, శాంత, రాజేశ్వరి, శ్యామలత, ఆశా వర్కర్లు నిర్మల, లత, జయ, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

దుబ్బాక ఉపేందర్ గౌడ్ 2వ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న రోగులకి బ్రెడ్ పరకాల ప్రదీప్, పరకాల అరుణ్ సహాయంతో పంపిణీ. పాల్గొన్న జోగు భాస్కర్, కర్రె రాజశేఖర్, నరేంద్ర పవన్, సాయి గణేష్, అరవింద్, వంశీ, రాజు, సాయిరాం, రంజిత్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, శ్రీధర్,నామాల సిద్ధులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్.



## డెంగ్యూ సోకిన వీధిలో వీధిని పరిశుభ్ర పరిచిన సిబ్బంది

**ధర్మపురి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డ్ లో ఒకరికి డెంగ్యూ జ్వరాలు రావడంతో అప్రమత్తమైన ప్రభుత్వ



దవాఖాన సిబ్బంది మరియు మున్సిపల్ అధికారులు. కౌన్సిలర్ జక్కు పద్మ పర్యక్షణలో ప్రభుత్వ దవాఖాన సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సహకారంతో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన అతని ఇంటిలో అదేవిధంగా చుట్టు వున్న ఇండ్లలో పిరిత్రం స్ప్రే చేశారు. వార్డ్ మొత్తం కూడా బ్లీచింగ్ మరియు దోమల మందు స్ప్రే చేసి, వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ.... జ్వరాల విషయంలో అప్రమత్తంగా వుండాలని మోర్ల లో చెత్త వేయవద్దని, ట్రాలీ వచ్చినప్పుడు ట్రాలీ లో వేయమని కోరారు. మున్సిపల్ కమిషనర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్, ప్రభుత్వ దవాఖాన సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కే. వెంకటేష్, సరిత, రవీందర్ శ్రీడింగ్ శేఖర్ లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ డిమాండ్

**మల్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** మండలంలోని తాటిపల్లి గురుకుల పాఠశాలను సోమవారం మండల బిజెపి నాయకులు



సందర్శించారు. హాస్టల్ లోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మాట్లాడుతూ...ఇప్పటికైనా హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గత ఫిబ్రవరిలో నూమెనియా వ్యాధులతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. 2 రోజులు క్రితం ఇద్దరూ విద్యార్థులుకి వైరల్ జ్వరాలు వచ్చి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి హాస్టల్ నెలకొన్న సమస్యలను పరిష్కరించి, నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్యాన్ని ప్రిన్సిపాల్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్, ముదుగంటి రాజిరెడ్డి, రాజశేఖర్, రాచర్ల నరేష్, మల్లేష్ యాదవ్, చక్రం గౌడ్, మధు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త బుస్సా నర్సయ్య సతీమణి కౌసల్య మృతి

### ప్రముఖుల పరామర్శ

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ఆర్యవైశ్య పెద్దలు జనగామ



పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త బుస్సా నర్సయ్య సతీమణి కౌసల్య మృతి చెందగా ప్రముఖులు సందర్శించి సానుభూతి ప్రకటించారు. తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా దంపతులు, బుస్సా కౌసల్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బుస్సా నర్సయ్యని వారి కుమారులు బుస్సా లింగమూర్తి, బుస్సా శివకుమార్, బుస్సా నాగరాజును కుటుంబ సభ్యులని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్ కుమార్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రామిని శివుడు, కందుకూరి శ్రీనివాస్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు తాడూరు సంతోష్ రాజ్, జిల్లా నాయకులు మాశెట్టి రవీందర్, గందె మల్లిఖార్జున్, బుస్సా పాండు, సంపత్, తమ్మిశెట్టి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై అక్రమంగా పీడీ యాక్ట్ పెట్టి, జైలులో నిర్బంధించడంపై, హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజాసింగ్ ని వెంటనే విడుదల చేయాలని, నేడు జరగబోయే బందును జనగామ వర్తక వ్యాపార సంఘాలు పాల్గొని దిగ్విజయం చేయాలని హిందూ సంఘాలు కోరాయి.

## టాస్కా రాష్ట్ర కార్యదర్శిగా హరి అశోక్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల పట్టణవాసి హరి అశోక్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి వరకు హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా టాస్కా అధ్యక్షుడుగా



వయోధికులకు విశిష్ఠ సేవలు అందిస్తున్న హరి అశోక్ కుమార్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్,కల్వకుంట్ల విద్యాసాగర్ రావులుజిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, జిల్లా టీ ఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్, జిల్లా ట్రెసా అధ్యక్షుడు ఎం.డీ. వకీల్, జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముద్దం ప్రభాకర్, వివిధ సంఘాల ప్రతినిధులు అభినందించారు.

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడుతాం

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక




ఎస్.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెమినార్ కు ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను విద్యార్థులకు దూరం చేయడం కోసమే పన్నంగం పొందిందని అందుకోసమే నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సామాన్య విద్యార్థులు ఎలా చదువుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ఎస్.ఎఫ్.ఐ. ముందు వచ్చి పోరాటం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వర చారి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అనిల్ చౌహన్, దొడ్డి సురేష్ యాకు మహేందర్ మాస్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంఘం పోరాట ఫలితంగా జీ.వో.

### గిరిజన రిజర్వేషన్ జీ.వో. కు కేంద్రం చట్టబద్ధత కల్పించాలి

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచుతూ వారం రోజుల్లో జీవో ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ ధన్యవాదాలు తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయంలో అజ్మీరా సురేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గత ఎనిమిది సంవత్సరాల గిరిజనుల పోరాట పలితంగానే సాధ్యపడిందని




అన్నారు. గిరిజనులకు కల్పించిన రాజ్యాంగ హక్కులకను ఉపయోగించి పకడ్బందీగా జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ పెంచుతూ జీవో ఇస్తే దాని రక్షణకు కేంద్రం భాధ్యత తీసుకుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనేక సార్లు వాగ్దానం ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజావాత్ గణేష్ నాయక్, గుగులోత్ శ్రీనివాస్, గుగులోత్ నర్సింహ, లావుడియా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతయిన మహిళ సంఘాల నిధులపై విచారణ

**గొల్లపల్లి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** గొల్లపల్లి యూనియన్ బ్యాంక్ లో గల్లంతు అయిన మహిళ సంఘాల నిధుల పై ధర్మపురి సీఐ కోటేశ్వర్, ఎస్సై దత్తాద్రి మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామంలో సోమవారం బహిరంగ విచారణ జరిపారు. స్థానిక మహిళా సంఘం కార్యాలయంలో



మహిళ సంఘాల సీఏలు, సభ్యులు, బ్యాంక్ బాధితులతో పోలీసు అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలకు సంబంధించి ఎంత మొత్తంలో నిధులు పక్కదారి పట్టాయని, నిధులు మాయమైన విధానం గూర్చి వివరాలు ఆరాతీశారు. పెద్ద మొత్తంలో నిధులు గల్లంతు అయినట్లు బాధితులు పోలీసు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీని పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని, బాధితులందరికీ తగు న్యాయం జరిగేలా చూస్తామని సీ.ఐ. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లంభ ధనవ్వలక్ష్మన్, కో-ఆప్షన్ సభ్యులు కిష్టం పాట రాంచందర్ రెడ్డి, నాయకులు కిష్టంపాట రమేష్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్ రాజా రత్నాకర్ సెమినార్ ముగింపు

### సన్మానించిన మెట్ పల్లి డిపో ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్స్

**మెట్ పల్లి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** ఆర్టీసీ బస్ డిపో లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి ఆదేశాల మేరకు మూడవ సెమినార్ లో భాగంగా డాక్టర్ ప్రముఖ సైకాలజిస్ట్ రాజా రత్నాకర్ మెట్ పల్లి ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ డ్రైవర్ అండ్ కండక్టర్లకు స్ట్రెస్ మెసేజ్ మెంట్ హ్యాండ్ బీయింగ్ క్రియేటివ్ అనే దమ్స్ సెమినరీ ముగింపు కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డాక్టర్ రాజ రత్నాకర్ మాట్లాడుతూ%ౌా%. దాదాపు 25 రోజుల నుండి ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి కండక్టర్లు, డ్రైవర్లు ఆర్టీసీ సిబ్బంది తనకు ఎంతో సహకరించారని వారి సహకారంతో ఈ శిక్షణ పూర్తి చేయడం జరిగిందని ఈ శిక్షణతో ఆర్టీసీ ఎంప్లాయిస్ కండక్టర్ డ్రైవర్లు ఉద్యోగులు ప్రశాంతత ఓపిక సహనం కలిగే విధంగా వారికి మానసిక ఒత్తిడి నుంచి బయటకు వచ్చి ప్రశాంతత ఉండేలా వారికి టెక్నికల్ గా సైకాలజిస్ట్ పరంగా వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే ఈ సెమినరీ డ్రైవర్ అండ్ కండక్టర్లకు ఒత్తిడి నుండి బయటపడి ఉద్యోగరీత్యా



డ్యూటీలో ఉండగా ఆనందంతో ఉంటారని అలాగే ఇంటికి వెళ్ళాక కూడా ఉల్లాసంగా ఉంటారని ఒత్తిడి ఉండదని అన్నారు. శిక్షణ ఇచ్చిన డాక్టర్ సైకాలజిస్ట్ రాజా రత్నాకర్ ని ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్స్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం. చందర్రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్, డిపో అసిస్టెంట్, మేనేజర్ రాజయ్య మరియు కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సంప్రదాయ రీతిలో బొడ్డెమ్మ వేడుక

### రామ కిష్టయ్య సంగన భట్ల...

గోదావరి తీరస్థ ధర్మపురి క్షేత్రంలో సోమవారం బొడ్డెమ్మ నిమజ్జన వేడుక వైభవంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈక్షేత్రంలో విప్రులు, గంగపుత్రులకు మాత్రమే పరిమితమైన ఈసనాతన పండగను వేరువేరుగా జరుపుకోవడం అనవాయితీగా వస్తున్నది. ప్రధానంగా గంగపుత్ర వాడలలో తొమ్మిది రోజులు బొడ్డెమ్మ వేడుకలను జరుపుకుని, భాద్ర పద పౌర్ణమి అనంతరం సామూహికంగా నిర్ణయించిన రోజున ముగించబడే కార్యమ్రంలో భాగంగా ప్రత్యేక స్థలంలో తొమ్మిది రోజులపాటు అన్ని రకాల పూలతో పూజించి, ఆటలాడి, ప్రదక్షిణ లాచరించి, నివేదనలు ఉంచడం అనాదిగా ఆచరిస్తున్న సత్సాంప్రదాయాచారం. బొడ్డెమ్మను సాగనంపనిదే... బతుకమ్మ పండుగ చేయని ఆచార క్రమంలో సోమవారం నిమజ్జన వేడుకలను జరుప నిశ్చయించుకుని, సామూహికంగా వివిధ పుష్పాలతో శోభాయమానంగా గౌరీదేవికి ప్రతీకయైన బొడ్డెమ్మను తీర్చిదిద్ది, సాయం సమయాన పిల్లాపాపలను సర్వాంగ సుందరంగా సింగారించి, నూతన ప్రస్తాలంకృతులైన మహిళలు, బొడ్డెమ్మను చేత బూని పిల్లా పాపలతో నడవగా, గోదావరి నది వరకు మేళతాళాలతో పాటలతో ఊరేగింపులో పాల్గొన్నారు. నదీ తీరాన తిరిగి ఆటపాటలతో గడిపి, రాత్రి



సమయమైనాక నది నీటిలో బొడ్డెమ్మలను నిమజ్జనం చేసి వెను తిరిగారు. సాయంత్రంతో ప్రారంభమై, రాత్రి వరకూ జానపద బాణీలలో బృందం గానం చేసిన సాంప్రదాయ గీతాలు, ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. గంగాపుత్ర సంఘ, యూత్ బాధ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ధర్మపురి మున్సిపాలిటీ పక్షాన విద్యుత్ దీపాలు తదితర ఏర్పాట్లు చేశారు. పోలీసు బందోబస్తు చర్యలు గైకొన్నారు.

## "మంగళవారం బందు" ను విజయవంతం చేయండి

### హిందూ ఐక్యవేదిక నాయకులు

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** మంగళవారం జరిగే జగిత్యాల బంద్ జగిత్యాల పట్టణానికి చెందిన వివిధ హిందూ సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగిత్యాల బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు ప్రజలు సహకరించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.... హిందూ దేవి దేవతలను కించపరిచేలా కొంతమంది కామెడీ షో నిర్వహించగా దానిని వ్యతిరేకించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారు. రాజా సింగ్ తో పాటు రాష్ట్రంలో ఎంతోమంది హిందూ సంస్థల నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జగిత్యాల పట్టణ బందుకు పిలుపునిచ్చినట్టు తెలిపారు. మంగళవారం నిర్వహించనున్న బందుకు పట్టణంలోని అన్ని వ్యాపార వాణిజ్య విద్య సంస్థలు ప్రజలు సహకరించి హిందూ ఐక్యతను చాటాలని వారు కోరారు. ఈ సమావేశంలో రామగిరి రమేష్, వి.హెచ్.పి. జిల్లా అధ్యక్షులు



బోయిని పద్మాకర్, బెజ్జంకి సుభాష్, వి.హెచ్.పి. జిల్లా ప్రచార ప్రముఖ్ జిట్టవేని అరుణ్ కుమార్ - వి.హెచ్.పి. నగర కార్యదర్శి, రమేష్, గంగాధర్, రాములు, మాడిశెట్టి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పుత్రులకు టాస్కా రాష్ట్ర పురస్కారాలు

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన వయోవృద్ధులకు సేవలందిస్తున్న ఏకయిక సంస్థ తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆదివారం నిర్వహించిన సదస్సులో జిల్లాల్లోని వివిధ మండలాల్లో ఆదర్శ పుత్రులను గుర్తించి రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాలకు గౌరిశెట్టి అరవింద్, ఊటూరి భరత్, హాబ్సీపూర్ కు చెందిన ముసుకు రాజేశ్వర్ రెడ్డి, కోరుట్ల కు చెందిన పబ్బా చంద్రశేఖర్, గంటేడి శ్రీనివాస్, నల్ల రాజశేఖర్, గొనే సంతోష్ లు ఆదర్శ పుత్రుల పురస్కారాలు అందుకున్నారు. వీరి సేవలను గుర్తించిన కాన్సిలియేషన్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డిని సైతం మానవ హక్కులు కమిషన్ చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి రాపోలు నర్సయ్య, కార్యదర్శి హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెలముల ప్రకాష్, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకూబ్, విఠల్, పురుషోత్తమ రావు, కరుణ రాష్ట్ర, జిల్లాల కార్యవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.





## జగిత్యాల పట్టణ రజక నిరుపేద కుటుంబానికి మెట్ పల్లి రజకుల ఆర్థిక సహాయం

**మెట్ పల్లి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చేందిన బోల్లారపు భూమేష్ కు కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగింది. భూమేష్ పరిస్తితి ఆందోళనకరంగా ఉంది. ఆయన చికిత్సకు కావలిసిన డబ్బును సమకూర్చే ఆర్థిక స్తోమత వారి కుటుంభానికి లేదు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా మెట్ పల్లి రజక సోదరులు తేలుసుకోన్న తరువాత వేంటనే స్పందించి రూ. 40,000 జమ చేయ్యడం జరిగింది. ఇట్టి డబ్బులను కోందరు రజకులు నిన్న సాయంత్రం జగిత్యాల వేళ్ళి వారి కుటుంబ సభ్యులను కలిసి భుమేష్ ఆరోగ్య పరిస్తితి నీ తేలుసుకోని 40000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది . వారు మాట్లాడుతూ మిగత గ్రామాల్లోని రజక భాంధవులు కూడా స్పందించి ఆర్తిక సహాయం చేయ్యలాని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వన్నెల రాము, కల్లూరు సురేష్, వడ్నాల లక్ష్మణ్, వడ్నాల నరసయ్య తదితర రజక కుల బాంధవులు పాల్గొన్నారు.



## చదరంగ పోటీలలో ప్రతిభ చాటిన ఉపాధ్యాయుడు ల్యాగల స్వామి

**రుద్రంగి సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** తెలంగాణ సమైక్యతాదినోత్సవం సంధర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర




ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యములో జిల్లాస్థాయి ఉపాధ్యాయుల చదరంగ పోటీలను నిర్వహించారు. రుద్రంగి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిత్ ల్యాగల స్వామి తన ప్రతిభకు ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు పండిత్ ల్యాగల స్వామి ని ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కర్ణబత్తుల దేవేందర్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులకు శారీరక ఆటలతో పాటు మెదడుకు పదునుపెట్టే చదరంగం లాంటి ఆటలు కూడా ఎంతో అవసరం అన్నారు. 320జి జిల్లా భాద్యులు లయన్ తీపిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదరంగం నేర్పించవలసిన ఆవశ్యకత ఉందని, దీనికి గాను పాఠశాల నుండి ఉత్సాహం ఉన్న 40 మందిని ఎన్నిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తే బాగుంటుందని, దీనికి గాను 20 చదరంగ బోర్డులను లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమములో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లయన్ అంబటి శంకర్, లయన్ మంచె రమేష్, లయన్ మంచె రాజేశం, లయన్ కొమిరె శంకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో డాక్టర్ నిరంజనా చారికి "వాస్తు లెజెండ్" ప్రతిభా పురస్కారం

**జనగామ సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెందిన వాస్తు నిపుణులు డాక్టర్ పానుగంటి




నిరంజనా చారికి "వాస్తు లెజెండ్" ప్రతిభా పురస్కారం దక్కింది. విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ, భారతీయ జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రం వారు సంయుక్తంగా తిరుపతిలో నిర్వహించిన "వాస్తు శాస్త్రం ఖగోళ అనుసంధానం" అనే అంశం పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ప్రతిభ కనపరిచినందుకు సంస్థల వారు "వాస్తు లెజెటండ్" అవార్డుతో పాటు ప్రశంసాపత్రం నగదు బహుమతిని కూడా అందించారు. దైవజ్ఞ బహుగ్రంధ రచయిత పుచ్చా శ్రీనివాస రావు, రచయిత, జ్యోతిష విశారద, పాలపర్తి శ్రీకాంత శర్మ, కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాంతి, లక్కావఝుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి, శృంగేరి శంకర మఠం మహాలక్ష్మి ఆలయం- ధర్మాధికారి, ఇంద్రకంటి వెంకట గోపాలకృష్ణ శర్మ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ అవార్డు పొందటం ఎంతో గర్వంగా ఉందని, ఎన్నో వాస్తు శాస్త్ర మెలుకువలను అందించిన యావత్ భారతీయ సనాతన ధర్మానికి ఎంతో ఋణపడి ఉన్నామని నిరంజన్ వివరించారు. చిన్న వయసులో ప్రతిభ కనపరిచి గ్రామానికి పేరు తెస్తున్నందుకు ప్రజా ప్రతినిధులు, ఎంతోమంది పండితులు నిరంజన్ ని అభినందించారు.

## సారంగాపూర్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**జగిత్యాల సెప్టెంబర్ 19 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.




ఈ సందర్భంగా సారంగాపూర్ ఎస్.ఐ. మనోహర్ రావు మాట్లాడుతూ... జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7330711080 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అమ్మాయిలను, స్త్రీలను ఎవరైనా వేదించినట్లైతే వారిని తక్షణమే పట్టుకొని వారికీ కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి,కేసు నమోదుచేసి వారి పై చర్యలు తీసుకుంటుంటామని అన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, గుడ్ టచ్, బాడ్ టచ్, అమ్మాయిల వేధింపులు, పై అవగాహన కల్పించారు. యొక్క కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు,150 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com